## ఘనంగా బంగారు పతకాల ప్రధానోత్సవ కార్యక్రమం



**బద్వేల్ అర్బన్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**

పట్టణంలోని బద్వేల్ పబ్లిక్ స్కూల్ లో అంతర్జాతీయ ఇంగ్లీష్ ఒలింపియాడ్ పాఠశాలలో శుక్రవారం బంగారు పతకాల ప్రధానోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. కార్యక్రమం లో పాఠశాల వ్యవస్థాపకులు డాక్టర్ క్రాంతి కుమార్, మరియు డాక్టర్ దివ్యతేజ లు మాట్లాడుతూ గత నవంబర్ నెలలో ఢిల్లీకి చెందిన ఎస్ఓఎఫ్ ఫౌండేషన్ వారు నిర్వహించిన అంతర్జాతీయ ఇంగ్లీష్ ఒలింపియాడ్ లో పాఠశాల నుండి 70మంది పాల్గొనగా అందులో తమ పాఠశాలకు చెందిన 30మందికి బంగారు పతకాలు లభించడం పాఠశాలకు గర్వ కారణం అన్నారు. ఈ పతకాలు సాధించిన విద్యార్థులను అందుకు సహకరించిన ఉపాధ్యాయులను వారు అభినందించారు.

## నాణ్యత గల మందులు విక్రయించాలి

**దువ్వూరు, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:**



మండలంలోని పురుగుమందుల దుకాణాదారులు నాణ్యత గల మందులను విక్రయించాలని మండల వ్యవసాయ అధికారి అమర్‌నాథ్ రెడ్డి అన్నారు. శుక్రవారం దువ్వూరులోని పలు మందుల దుకాణాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా దుకాణాల్లోని పలు రకాల మందులను శాంపిల్స్ నిమిత్తం ల్యాబోరేటరికి పంపుతున్నట్లు పేర్కొన్నారు. దీని వల్ల పురుగుమందుల్లో నాణ్యత ఉందా లేదా అనే విశయం గమనిస్తారని, నాణ్యత లేకపోతో చట్టప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. మందులు విక్రయించే సమయంలో రైతులకు తప్పనిసరిగా రసీదులు ఇవ్వాలన్నారు. అలాగే నిబంధనలు పాటించాలని పేర్కొన్నారు.

## విధ్యార్ధుల సైన్స్ ప్రదర్శన

**దువ్వూరు, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:**




స్థానిక షిర్డీసాయి హై స్కూల్ నందు జాతీయ సైన్స్ దినోత్సవం సంధర్భంగా హైస్కూల్ విద్యార్థులు సైన్స్ ప్రదర్శన నిర్వహించారు. ఈ సంధర్భంగా 205మంది విధ్యార్ధులు వివిధ రకాలైన సైన్స్ ప్రాజెక్టులు తయారు చేసినట్లు ప్రధానోపాధ్యాయులు మస్తాన్, లోకేష్ తెలిపారు. విధ్యార్ధులు పర్యావరణ కాలుష్యం, ఆర్గానిక్, అగ్రికల్చర్, సోలార్ తదితర విజ్ఞాన ప్రదర్శణ నమూనాలను ప్రదర్శించారు. ఈ సంధర్బంగా పాఠశాల చైర్మెన్ చెన్నకంటి నరసింహులు చేతుల మీదుగా ప్రతిభ చూపిన 18మంది విధ్యార్ధులకు ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలు అందజేశారు. ఇటువంటి ప్రయోగాల వల్ల విధ్యార్ధుల్లో మంచి నైపుణ్యం, అభివృద్ధి మెరుగుపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విధ్యార్ధులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## జ్ఞానమే శక్తి-శాస్త్రమే కీలకం


### సైన్స్ డే వేడుకల్లో బీరం సుబ్బారెడ్డి



**ఖాజీపేట, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:**

బీరం శ్రీధర్ రెడ్డి విద్యాసంస్థల్లో జాతీయ విజ్ఞాన దినోత్సవ సైన్స్ డే వేడుకలు శుక్రవారం ఘనంగా జరిపారు. భారతీయ భౌతిక శాస్త్రవేత్త సర్ సి.వి రామన్, రామన్ ప్రభావాన్ని కనుగొన్నందుకు గుర్తుగా శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సైన్స్ దినోత్సవ వేడుకలలో భాగంగా బీరం విద్యాసంస్థల అదినేత, కడప ఇజల్లా బీజేపి ఉపాధ్యక్షులు సుబ్బారెడ్డి కేక్ కట్ చేసి తదనంతరం మాట్లాడుతూ జ్ఞాణమే శక్తి-శాస్త్రమే కీలకమని జ్ఞాణం మరియు అవగాహన ద్వారా వ్యక్తులు, సమాజానికి సైన్స్ ఎలా సాధికారత కల్పిస్తుందో తెలిపారు. సైన్స్ మానవాళికి ఒక అందమైన బహుమతి అని మనం దానికి వక్రీకరించకూడదన్నారు. అలాగే భవిష్యత్తును అంచనా వేయడానికి ఉత్తమ మార్గమే సైన్స్ అని, మెరుగైన ప్రపంచాన్ని సృష్టించడంలో మనం సైన్స్‌లో మాత్రమే గణనీయమైన పురోగతి సాధించగలుగుతున్నామన్నారు. మానవ జీవితానికి మరియు సైన్స్‌కి అవినాభావ సంబంధం ఉందన్నారు. విద్యార్థులను సైన్స్‌కు సంబంధించిన ప్రశ్నలను అడిగారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు సైన్స్ డే యొక్క ప్రాముఖ్యత గురించి వివరించారు. కార్యక్రమంలో బీరం విద్యాసంస్థల డైరెక్టర్ స్వాతి శ్రీకాంత్ రెడ్డి, పాఠశాల ప్రిన్సిపల్ శ్వేత, కళాశాల ప్రిన్సిపాల్ హేమ్‌చందర్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించిన దర్జీలు



**ఖాజీపేట, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:**

అంతర్జాతీయ దర్జీల దినోత్సవం సంధర్భంగా శుక్రవారం నాడు ఖాజీపేటకి చెందిన దర్జీలు భూమాయపల్లి దగ్గర గల అనాధాశ్రమం నందు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా దర్జీలు మాట్లాడుతూ రెడిమేడ్ బట్టలు విరివిగా రావడం వలన యువత దాని మీద మోజుతో వాటిపైన ఆసక్తి చూపుతూ కొనుగోలు చేయడంతో దర్జీల దగ్గర బట్టలు వేసి కుట్టించుకునే వారు తక్కువయ్యారని దీనితో మా దర్జీల జీవన భృతికి ఆటంకం ఏర్పడిందని, రెడీమేడ్ వస్త్రాలు తక్కువ ధరకు దొరకడం, వివిధ రకాల ఆక్షణలతో టీ షర్టులు, జీన్స్ ప్యాంట్లు విరివిగా దొరుకుతున్నాయని సంతలో సైతం రెడిమేడ్ దుస్తలు విక్రయిస్తుండటంతో ప్రజలు వాటిపైన ఆకర్శితులవుతున్నారు అని వాపోయారు. దానికి తోడు కుట్టడానికి అవసరమయ్యే సరంజామా క్యాన్ వాస్, గుండీలు, హుక్కులు, దారాలు, ఆయిల్‌మిషన్‌ల ధరలు పెరగడంతో దర్జీల దగ్గర బట్టలు ఇచ్చి కుట్టించుకుంటే ధర ఎక్కువ అవుతుందని అదే రెడీమేడ్ తీసుకుంటే తక్కువ ధరకు దొరుకుతాయని వాటి మీద ఆదరణ చూపిస్తున్నారనీ గిరాకులు దర్జీల వద్దకు వచ్చి బట్టలు కుట్టించుకునే ఓపిక నశించిందని దర్జీత చేతికి ఇస్తే సరైన సమయానికి బట్టలు కుట్టించి ఇవ్వలేరేమో అన్న అపోహతో ఇప్పటికప్పుడు రెడిమేడ్ షాపులలోకి వెళ్లి తమకు కావాల్సిన దుస్తులను ఎంపిక చేసుకుంటున్నారని దీని ప్రభావం మా దర్జీలపై చాలా పడిందని పేర్కొన్నారు. అలా కాకుండా ప్రజలు నాణ్యత విశయంలో ఒక్కసారి ఆలోచించాలని, ప్రభుత్వం సైతం వివిధ ప్రోత్సహకాలను అందించి మమ్మల్ని గుర్తించి ఆదుకోవాలని కోరారు. ఏది ఏమైనా మా దర్జీల దినోత్సవం నాడు అనాథలు అయిన కొంతమంది కడుపు నింపడము ఆనందంగా ఉందని మా సంఘం తరపున ఇలాంటి మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.

## గౌతమి కళాశాలలో గీతం నెక్సస్ 2025




**ప్రొద్దుటూరు ఫిబ్రవరి 28 ప్రభాతవార్త**

మండలం లోని గౌతమి మహిళా ఇంజనిరింగ్ గీతం నెక్సాస్ 2025 వన్డే నేషనల్ లెవెల్ టెక్నికల్ సింపోసిజం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం రామసుబ్బమ్మ తెలిపారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా యోగివేమన యూనివర్శిటి ఇంజనీరింగ్ నుండి ప్రొఫెసర్ జి జయచంద్రారెడ్డి, డిపార్ట్మెంట్ ఆఫ్ మెకానికల్ ఇంజనీరింగ్ హాజరైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఇతర ఇంజనీరింగ్ కళాశాలల నుండి 50 మంది విద్యార్థినిలు పైగా హాజరయ్యాయన్నారు. విద్యార్థినిలు పేపర్ ప్రజెంటేషన్ పోస్టర్ ప్రజెంటేషన్ రాజకీయం ఎక్స్పో టెక్నికల్ క్విజ్ కోడింగ్ మరియు డి బగ్గింగ్ థింక్ మరియు థ్రైవ్ హ్యాక్ మరియు క్రాక్ జాం వంటి కార్యక్రమాల్లో దాదాపుగా 160 టీములు పాల్గొన్నట్లు తెలిపారు. విద్యార్థులు ప్రదర్శించిన క్లౌడ్ కంప్యూటింగ్ రోబోటిక్స్ స్లీప్ అలర్ట్ సెన్సార్ వంటి ప్రదర్శనలు అలరించాయన్నారు. ఈ కార్యక్రమాల్లో గెలుపొందిన విద్యార్థినాలకు ప్రథమ మరియు ద్వితీయ నగదు బహుమతులను అందించారు. ఈ కార్య క్రమానికి కళాశాల కరస్పాండెంట్ బాబమ్మ, డైరెక్టర్లు నాగూరు, రవీంద్రా రెడ్డి, కో. డైరెక్టర్ శైలూష, డిప్లమా కళాశాల ప్రిన్సిపల్ ప్రకాశరావు వివిధ విభాగ అధిపతులు కోటేశ్వర రావు, మహమ్మద్ జాబీర్ యాకూబ్ అలీ, విజయమ్మ, అధ్యాపక మరియు అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

## మిట్స్‌లో సైన్స్ దినోత్సవం

**కురబలకోట ఫిబ్రవరి 28 ప్రభాతవార్త**



మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్, మదనపల్లె నందు నేషనల్ సైన్స్‌డేను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కలశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కమల్ బాషా, భౌతిక శాస్త్ర విభాగాధిపతి డాక్టర్. చంద్రశేఖర్, బి.టెక్ ఫస్ట్ ఇయర్ కోఆర్డినేటర్ డాక్టర్ చంద్రమోహన్, యెన్.ఎస్.ఎస్ కోఆర్డినేటర్ రాజేష్ మరియు డాక్టర్ జగదీశ్ బాబు లు సర్ సీవి రామన్ చిత్ర పటానికి పూలమాల వేసి ఆయన ను స్మరించుకున్నారు. కార్యక్రమం లో డాక్టర్ కమల్ బాషా మాట్లాడుతూ ఈ దినము మన భారతీయ వైజ్ఞానిక ప్రతిభ ప్రపంచానికి తెలిసిన రోజు గా పరిగణిస్తామని, వైజ్ఞానిక రంగంలో నోబెల్ అందుకున్న దేశం మనదేనన్నారు. ఏటా ఒక్కో థీమ్‌తో జాతీయ సైన్స దినోత్సవం జరుపుతుంటారు. ఈ ఏడాది ప్రపంచ సంక్షేమం కోసం ప్రపంచ సైన్స్ అనే థీమ్‌ను తీసుకున్నారు అని, ప్రపంచంలో అభివృద్ధి చెందుతున్న భారత్ పాత్రను, అంతర్జాతీయ రంగంలో పెరుగుతున్న ప్రాధాన్యతను ఇది సూచిస్తుంది అని అన్నారు. భారతీయ శాస్త్రవేత్తల ఆవిష్కరణలు, పరిశోధనలు ప్రపంచం ఎదుర్కొంటున్న కొన్ని సమస్యలకు పరిష్కారం చూపడమే లక్ష్యంగా ఈ అంశం ఎంపిక చేశారన్నారు.

## పిల్లల్లో సృజనాత్మకతను పెంపొందించడంలో...




**ప్రొద్దుటూరు ఫిబ్రవరి 28 ప్రభాతవార్త**

పిల్లల్లో సృజనాత్మకతను పెంచడంలో ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ముందుంటుందని ప్రిన్సిపల్ రవీంద్ర తెలిపారు. శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా స్థానిక పల్లవులలోని ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ లో ఘనంగా వేడుకలు నిర్వహించారు ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా ప్రొద్దుటూరు డిఎస్పి భావన రెడ్డి కడప జిల్లా ట్రైనీ డిఎస్పి భువనలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సైన్స్ అనేది సమాజంలో ప్రతి ఒక్క అంశంలో ఉంటుందని తెలిపారు. సైన్స్ పరిజ్ఞానంలో డాక్టర్ సివి రామన్ ఫిబ్రవరి 28న నోబెల్ బహుమతి అందుకున్న సందర్భంగా అదే రోజున దేశంలో జాతీయ సైన్స్ దినోత్సవంగా జరుపుకుంటున్నట్లు వారు వివరించారు. ప్రిన్సిపల్ రవీంద్ర మాట్లాడుతూ చాలా పాఠశాలల కంటే భిన్నంగా ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ లో అధినేత డాక్టర్ జయచంద్రా రెడ్డి నేతృత్వంలో పిల్లల్లో సృజనాత్మకతను పెంచే ప్రతి ఒక్క అంశంలోనూ ఐడిపిఎస్ ముందంజలో ఉందని పేర్కొన్నారు. గత సంవత్సరం జరిగిన సైన్స్ డే వేడుకలలో కూడా ఐడిపిఎస్ ప్రొద్దుటూరు నుండి బ్లాక్ గోల్డ్ ప్రాజెక్టు జిల్లా స్థాయిలో మొదటి రాష్ట్రస్థాయి నుండి జాతీయస్థాయిలో వెళ్లడం జరిగిందన్నారు. వివిధ రకాల కల్చర్ నుండి సేకరించిన ఉపాధ్యాయుల టాలెంట్ ను పిల్లలకు జొప్పించి వారిలో సృజనాత్మకతను వెలుగు చేసే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు. ఈ వేడుకలలో ముఖ్య అతిథులుగా హాజరైన డిఎస్పిలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ మీనా కోఆర్డినేటర్ ప్రశాంత్ పాల్గొన్నారు.

## ఆర్టీసీకి రూ. 13.60 లక్షలు ఆదాయం

**పీలేరు ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:**



స్థానిక ఆర్టీసీ డిపో ఆవరణంలో మహాశివరాత్రికి ప్రత్యేక బస్ సర్వీసు లు నడపడం ద్వారా ఆదాయం రూ.13,60,959 రూపాయలు ఆదాయం వచ్చినప్పుడు డిపో మేనేజర్ నిర్మల తెలిపారు ఈ సందర్భంగా డిపో మేనేజర్ విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 26 27 తేదీలలో తలకోన కలకడ జరికోనకు 35 ప్రత్యేక బస్సు సర్వీసులను నడిపి 28,181 కిలోమీటర్లు నడపడం ద్వారా ఈ పీకే 47.64, ఓ ఓ ఆర్ 93 సాధించామని తెలిపారు ఉద్యోగులు సమిష్టి కృషితో ఆర్టీసీకి ఆదాయం సమకూరిందని తెలిపారు ఈ కార్యక్రమంలో సీఐ సుబ్బమ్మ పాల్గొన్నారు.

## ఉపయోగపడే ప్రాజెక్టులు తయారు చేయాలి




**పులివెందుల రూరల్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :**

విద్యార్థులు భావి తరాలకు ఉపయోగపడే ప్రాజెక్ట లు తయారు చేయాలని శ్రీచైతన్య పాటశాలల ఏజీఎం రమణయ్య అన్నారు. పులివెందుల లోని శ్రీచైతన్య పాటశాలలో శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జేఎన్ టీయూ కళాశాల ప్రొఫెసర్లు అపర్ణ, మునిలావణ్య లు హాజరై పిల్లలు తయారు చేసిన ప్రాజెక్టులు పరిశీలించారు. ఈ కార్యక్రమం లో అకాడమిక్ కో ఆర్డినేటర్ మురలీధర్ రావు, డీన్ వరదరాజులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జాతీయ సైన్స్ దినోత్సవ ప్రదర్శనతో గుర్తించవచ్చు



**బ్రహ్మంగారిమఠం, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త**

విద్యార్థుల ప్రతిభ జాతీయ సైన్స్ దినోత్సవ ప్రదర్శనతో గుర్తించవచ్చని బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎన్.నిర్మలాదేవి పేర్కొన్నారు. శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల నందు విద్యార్థిని, విద్యార్థులతో వివిధ అంశాల పైన సైన్స్ ద్వారా తయారు చేసుకుని ప్రదర్శించారు. ఈ ప్రదర్శనలు బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఆధ్వర్యంలో సైన్స్ ఉపాధ్యా యులు కె.ప్రభాకర్ రావు,కె.పరిమళ, ఎ.చంద్రమౌళి, ఎస్.హేమలత తోపాటు ఉపాధ్యాయ బృందం యొక్క సహకారములతో ప్రస్తుతం పరిస్థితులకు అనుగుణంగా సైన్స్‌తో ఉపయోగపడే అనేక ప్రదర్శనలను విద్యార్థులు ప్రదర్శించడం జరిగింది. ఈ ప్రదర్శనలనుపాఠశాల్లోని విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయులు చాలా ఆసక్తి కరంగా తిలకించడం జరిగింది. జాతీయ సైన్సు దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాల తెలుగు సీనియర్ పండితులు లెక్కల కొండారెడ్డి ఉపాధ్యాయులకు నాణ్యమైన భోజన వసతి కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులందరు తెలుగు సీనియర్ పండితులు లెక్కల కొండారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## మేలు చేసే ప్రాజెక్టులు తయారుచేయాలి




**వేంపల్లి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త :**

విద్యార్థులు పర్యావరణానికి మేలు చేసే ప్రాజెక్టులు తయారు చేయాలని వేంపల్లి శ్రీ చైతన్య హై స్కూల్ చైర్మన్ చక్రపాణి రెడ్డి అన్నారు. పాఠశాలలో శుక్రవారం విజ్ఞాన మేళా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు విభాగాల్లో ప్రయోగాత్మక ప్రదర్శనలు.. నిర్వహించారు. విద్యార్థులు పర్యావరణ పరిరక్షణ, సౌర శక్తి, విద్యుత్ ఉత్పత్తి, రోబోటిక్స్, జల సంరక్షణ, ఆరోగ్య శాస్త్రం, భౌతికశాస్త్ర ప్రయోగాలు, భూగర్భ విశ్లేషణ, భవిష్యత్తు టెక్నాలజీ తదితర అనేక ప్రాజెక్టులను రూపొందించి ప్రదర్శించారు. ఈ ప్రదర్శన విద్యార్థుల సృజనాత్మకతను, పరిశోధనా మనస్తత్వాన్ని ప్రదర్శించే వేదికగా నిలిచింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పాఠశాల చైర్మన్ బి. చక్రపాణి రెడ్డి విద్యార్థుల ప్రదర్శనలను పరిశీలించి, ప్రతిభను మెచ్చుకున్నారు. ఆయన మాట్లాడుతూ భారతీయ శాస్త్రవేత్త, భౌతికశాస్త్ర నోబెల్ విజేత సర్ సి.వి. రామన్ గురించిన విశేషాలను విద్యార్థులకు గుర్తు చేశారు. రామన్ కృషి వల్లే రామన్ ఎఫెక్ట్ అనే కొత్త ఆవిష్కరణ ద్వారా ప్రపంచానికి భారతదేశ ప్రతిభను చాటగలిగామని తెలిపారు. శాస్త్ర పరిశోధనలో ఆసక్తి పెంచుకోవాలని, నూతన ఆవిష్కరణలతో దేశాభివృద్ధికి సహకరించాలని విద్యార్థులను ఉద్బోధించారు. పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులకు మార్గదర్శనం అందించగా, విద్యార్థుల ప్రదర్శనలను పరిశీలించి, ప్రశంసలు కురిపించారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడంలో సహాయపడింది. సైన్స్ ఫెయిర్ విజయవంతంగా ముగియగా, విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మరియు సిబ్బంది అందరూ ఉత్సాహంగా పాల్గొని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.


## శ్రీ సాయి బాలాజీ హైస్కూల్‌లో సైన్స్‌డే



**రైల్వేకోడూరు ఫిబ్రవరి 28 ప్రభాత వార్త...**

పట్టణంలోని శ్రీ సాయి బాలాజీ హై స్కూల్ నందు శుక్రవారం జాతీయ సైన్స్ డే సందర్భంగా పాఠశాలలోని చిన్నారుల సైన్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కరస్పొండెంట్ బాబు ,డైరెక్టర్ శ్రీనివాసరాజు, హెడ్మాస్టర్ వెంకటేష్‌ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 8 సంవత్సరాలుగా చిన్నారులకు సైన్స్ ఎగ్జిబిషన్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని చిన్నారుల లో ఉన్న మేధస్సును బయటికి తీసేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని ముఖ్యంగా చిన్నారుల మేదా సంపత్తితో శాస్త్రవేత్తలుగా పెరిగే ఆలోచనలను వారిలో ఉత్పన్నం చేసేందుకు తమ పాఠశాల బోధన సిబ్బంది కృషి చేస్తున్నదన్నారు. జాతీయ సైన్స్ ఎగ్జిబిషన్ డే సందర్భంగా ఇటువంటి కార్యక్రమాలను చిన్నారులకు అవగాహన కల్పిస్తున్నామని వారు తెలియజేశారు. ముఖ్యంగా చిన్నారులు చేసిన ఈ సైన్స్ ఎగ్జిబిషన్ ఎంతో అద్భుతంగా ఉన్నదని ముఖ్యంగా బాల్య దశలో మేదో సంపత్తిని వెలికి తీసేందుకు ఈ కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు హరి, కొండేటి వెంకటయ్య, బాలరాజు, చామంతి, లీలావతి తోపాటు పాఠశాల చిన్నారులు పాల్గొన్నారు.

## దర్జీలను ప్రభుత్వం ఆదుకోవాలి.



**వేంపల్లి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త :**

కుట్టు మిషన్ ను నమ్ముకొని స్వయం ఉపాధి ద్వారా కొన్ని లక్షల కుటుంబాలు జీవిస్తున్నాయని, ఇందులో మహిళలు ఎక్కువగా వుంటారని, వీరిలో ఎక్కువ మంది దారిద్ర్య రేఖకు దిగువన వుంటారని ,వీరిని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని తులసి రెడ్డి డిమాండ్ చేశారు. ప్రపంచ ధర్జీల దినోత్సవం సందర్భంగా వేంపల్లిలో కాంగ్రెస్ నాయకులు ధర్జీలు రత్న,సుప్రీం టైలర్ నాయబ్ రసూల్ ను ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం చేయూత పథకం క్రింద అర్హులైన దర్జీలందరికీ ఏడాదికి రూ.10వేలు ఆర్థిక సాయం చేసేదని, టిడిపి కూటమి ప్రభుత్వం నిలుపుదల చేయడం శోచనీయమని అన్నారు. దీనిని కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో తులసి రెడ్డి సతీమణి నర్రెడ్డి అలివేలమ్మ, కాంగ్రెస్ నాయకులు డాక్టర్ సుబ్రమణ్యం, రామకృష్ణ, అమర్ నాథ్ రెడ్డి, బండారు వెంకటేష్, ఉత్తన్న, బద్రి, వెంకటేష్, మహబూబ్ బాషా, రవి, రమణ, వేమా రాజా, నాగరాజు, రఫీ, వెంగయ్య, కృష్ణయ్య, మునీర్ తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ సెహరి దావత్ సౌకర్యం

**వేంపల్లి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త :**

పవిత్రమైన రంజాన్ మాసం సందర్భంగా ఉపవాసం ఉండే వారి కోసం వేంపల్లి లోని బిలాల్ మసీదులో రంజాన్ సెహరి దావత్ సౌకర్యం కల్పించినట్లు మసీదు కమిటీ సభ్యుడు అబ్దుల్ రహమాన్ తెలిపారు. అలాగే బస్సు, కారు ప్రయాణం చేసే ప్రయాణికుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశామన్నారు. సెహరి సమయంలో వేంపల్లె మీదుగా ప్రయాణించే వారు 9885445289, 7207178893, 6281699981 నెంబర్లను సంప్రదించాలని, మీరు ఉన్న చోటికే సెహరి విందును చేరవేస్తామన్నారు.

## ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం



**కెవిపల్లి ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :**

పీలేరులోని అన్ని విద్యాసంస్థల్లో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. శుక్రవారం స్థానిక అయ్యప్ప రెడ్డి కాలనీ, జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఫౌజియా బేగం మాట్లాడుతూ, భారతదేశానికి గర్వకారణమైన ప్రఖ్యాత భౌతిక శాస్త్రవేత్త సర్ సీవీ రామన్ అద్భుతమైన విశ్లేషణతో విజ్ఞాన శాస్త్రంలో కొత్త ఒరవడిని సృష్టించారని, ఆయన స్మృతిని సజీవంగా ఉంచేందుకు ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28ను జాతీయ సైన్స్ దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలిపారు.ఈ సందర్భంగా విద్యార్థినులు వివిధ శాస్త్ర ప్రదర్శనలు నిర్వహించారు. వారు తయారు చేసిన రసాయన, భౌతిక, జీవశాస్త్ర సంబంధిత మోడల్స్ విశేషంగా ఆకట్టుకున్నాయి. విద్యార్థినులు అద్భుతమైన ప్రతిభను ప్రదర్శించడంతో ఉపాధ్యాయులు వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు వై. విజయ కుమారి, సౌజన్య, జీవ శాస్త్ర ఉపాధ్యాయులు జానం సుజాత, శ్రీకళ, బోధనా సిబ్బంది ఉమామహేశ్వరి, రాధారాణి, జి. విజయ కుమారి, ఇంద్రాణి, గంగయ్య, రామరాజు, రెడ్డి దీపారాణి, ప్రసన్న లక్ష్మి, వ్యాయామ ఉపాధ్యాయిని సంపూర్ణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వికాసాన్ని పెంపొందించడమే సైన్స్‌ఫెయిర్ లక్ష్యం

**బద్వేలు, ఫిబ్రవరి 28, ప్రభాత వార్త**




విద్యార్థులలో వికాసాన్ని పెంపొందించేలా సైన్స్ ఫెయిర్ ను నిర్వహించడం ఎంతో అభినందనీయమని మాజీ కూడా చైర్మన్, వైసిపి నాయకులు సింగసాని గురు మోహన్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన పట్టణంలోని పరంధామ్య కాంప్లేక్స్ లోని శ్రీ సాయి లిటిల్ కిడ్స్ స్కూల్ ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ శిరీష అధ్యక్షతన నిర్వహించిన సైన్స్ ఫెయిర్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి గురుమోహన్ మాట్లాడుతూ పిల్లలకు చిన్న వయసులో సైన్స్ పట్ల మక్కువ కలగాలంటే వారి చేతనే సైన్స్ ఫెయిర్ కార్యక్రమాల్లో భాగంగా వివిధ రకాల ప్రాజెక్టులు వారు చేయించినప్పుడే వారికి చిన్న వయసులోనే సైన్స్ పట్ల మక్కువ కలుగుతుందన్నారు. భారతదేశంలో మొట్టమొదటి మరియు ఆసియాలో కూడా మొదటి వ్యక్తి నోబుల్ ప్రైజ్ పొందిన వారని అలాగా వారిని ఆదర్శంగా తీసుకొని నిత్యం ప్రయోగం చేస్తూ ఉంటే కొత్త కొత్త విషయాలను పైన మనకు అవగాహన కలుగుతుందని తద్వారా సమాజానికి అది ఎంతో ఉపయోగపడతాయని వారన్నారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు మెడల్స్ తో పాటు బహుమతులు ప్రదానం చెశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు

## ప్రాణ వాయువునిచ్చే చెట్లు నరికివేత

**సుండుపల్లె, పిబ్రవరి 28, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని గుండ్లపల్లి పంచాయతీలోని గడ్డమీదపల్లె ఎరుకల బిడారి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణంలో గత 25 సంవత్సరాలు నుండి పెంచుకున్న వేపచెట్లు,టేకు చెట్లు,జామాయిలు చెట్లను అదే గ్రామానికి చెందిన కొంతమంది స్వార్థ పరులు తమ స్వప్రయోజనం కోసం శుక్రవారం ఉదయం నరికి అమ్ముకొని జోబులు నింపుకొనే ప్రయత్నం చేశారు. అది చూసిన గ్రామస్తులు మండల విద్యాశాఖ అధికారి వెంకటేష్ నాయక్, అటవీ శాఖ అధికారులు,పంచాయతీ కార్యదర్శిలకు సమాచారం చేరావేశారు దింతో అధికారులు ఆ పాఠశాలకు వెళ్లి నరికివేసిన చెట్లను పరిశీలించి చెట్ల నరికిన వ్యక్తుల సమాచారాన్ని గ్రామస్తుల ద్వారా అడిగి తెలుసుకున్నారు, ఈ సందర్భంగా ఫారెస్ట్ అధికారులు మాట్లాడుతూ ఎటువంటి అనుమతులు లేకుండా చెట్లు నరికి తరలించి విక్రయించడం చట్టరీత్యా నేరమని హెచ్చరించారు. చెట్లను నరికినందుకుగాను జరిమానా విధిస్తామని డిఆర్ఓ రమేష్ అన్నారు. మండల విద్యాశాఖ అధికారి వెంకటేష్ నాయక్ వివరణ కోరగా తనకు ఎలాంటి సమాచారం లేదని ఎటువంటి అనుమతులు ఎవరు తీసుకోలేదని ఈ సమాచారాన్ని ఉన్నతాధికారులకు తెలియజేసి ఈ చర్యకు పాల్పడిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు.

## రేషన్ పంపిణీలో అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు

**పులివెందుల, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త :**

పేద ప్రజలకు ప్రభుత్వం అందించే రేషన్ పంపిణీలో అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని, తూనికల్లో తేడాలు వచ్చినా, నాసిరకం సరుకులు పంపిణీ చేసినా చర్యలు తీసుకుంటామని, రేషన్ సరుకుల పంపిణీలో అలసత్వం జరిగినా క్షమించేది లేదని జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని సివిల్ సప్లై గోడౌన్ ను పులివెందుల డివిజన్ ఆర్డీవో నాగన్న, తహసీల్దార్ నజీర్ లతో కలిసి ఆమె తనిఖీ చేశారు. గోదాములోని స్టాక్ రికార్డు లను ఆమె పరిశీలించారు. అలాగే అక్కడ వున్న తూనికలని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా నిత్యావసర సరుకుల పంపిణీ గోడౌన్ లను తనిఖీలో భాగంగా పులివెందుల డివిజన్ లోని గోడౌన్ ను తనిఖీ చేశామని తెలిపారు. వచ్చిన సరుకు వివరాలు గోడౌన్ లో నమోదు చేసిన స్టాక్ వివరాలు కచ్చితంగా వున్నాయి అన్నారు. ఎన్ యు డి వాహనం ద్వారా ఇంటింటి పట్టణంలో రేషన్ బియ్యం సరఫరా చేయలేదని ఆమె దృష్టికి అక్కడున్న పాత్రికేయులు తీసుకువెళ్లగా ఇంటింటికి ఎందుకు సరఫరా చేయలేదని అధికారులను ప్రశ్నించారు. సింహాద్రిపురం లోకూడా పరిశీలించి ఇక్కడికి రావడం జరిగిందని ఇక్కడ అన్నీ లెక్కల ప్రకారం ఉన్నాయని ఏదైనా సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని జాయింట్ కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో చిన్నయ్య, తహసీల్దార్ నజీర్ మహమ్మద్, ఎన్ ఫోర్స్ మెంట్ డిప్యూటీ తహసిల్దార్ సుధీర్ రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

## ఊంజల సేవా ప్రత్యేక పూజలు

**పోరుమామిళ్ల రూరల్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:**

పట్టణంలోని శ్రీ బాలాత్రిపుర సుందరీదేవి సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి (శివాలయం) ఆలయంలో మహాశివరాత్రి సందర్భంగా గురువారం రాత్రి అత్యంత వైభవంగా సహస్ర దీపాలంకరణ ఊంజల సేవ కార్యక్రమాలలో ప్రగతి శ్రీనివాస్, మంజుల కుమార్తెలు అనూష, శ్రీ, వెంకట రిత్విక్ కుటుంబ సభ్యులు పాల్గొని ఆలయ ప్రధాన అర్చకులు మధు శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ బాలా త్రిపుర సుందరి దేవి సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి ఉత్సవమూర్తులకు ప్రత్యేక అలంకారంతో పూజలు సేవా కార్యక్రమంతో పాటు కోలాట ప్రదర్శన తదితర కార్యక్రమాలు నిర్వహించారు అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త సత్యనారాయణ రెడ్డి కమిటీ సభ్యులు భాస్కర్ రెడ్డి, చిలేకంపల్లి నాగేశ్వర్ రెడ్డి, రామిరెడ్డి, మురళి భక్తులు పెద్ద పాల్గొన్నారు.

## వాహనదారులు నిబంధనలు పాటించకపోతే చర్యలు తప్పవు

**గోపవరం, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త**

వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు నిబంధనలు పాటించి వాహనాలు తోలాలని రూరల్ సీఐ నాగభూషణ్ అన్నారు. శుక్రవారం సాయంత్రం బద్వేల్, గోపవరం మండల పరిధిలోని పలు ప్రధాన రహదారులలో వారు పలువురు పోలీస్ సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీ నిర్వహించారు. అనంతరం సీఐ నాగభూషణ్ మాట్లాడుతూ వాహనాలు తోలే ప్రతి ఒక్కరు అతివేగాన్ని తగ్గించి నెమ్మదిగా వాహనాలు నలిపినప్పుడే సురక్షితంగా గమ్యం చేరుకుంటారన్నారు. వాహనాలు నడిపే సమయంలో మొబైల్ మాట్లాడుతూ, మద్యం సేవించి వాహనాలు నడపరాదన్నారు. తద్వారా అనేక ప్రమాదాలకు దారితీస్తుందన్నారు. అలాగే ఆటో వారు కెపాసిటీకి మించి ప్రయాణికులను ఎక్కించుకోవడం చట్టరీత్య నేరమన్నారు. ద్విచక్ర వాహనదారులు ప్రతి ఒక్కరూ బయటికి వెళ్లే సమయంలో హెల్మెట్ ధరించి ప్రయాణం చేయడం సురక్షితమన్నారు. వాహనాలకు సంబంధించిన పత్రాలను ఎప్పటికప్పుడు సరి చేసుకుంటూ ఉండాలని పలువురు వాహనదారులకు పలు రకాల సలహాలు సూచనలు ఇచ్చారు.ఈ వాహనాల తనిఖీలో పలువురు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## ఐసీయూలో ఉన్న నేతకు లక్ష సహాయం

రాజంపేట అర్బన్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

నియోజకవర్గంలోని ఒంటిమిట్ట మండలం రాచపల్లి చెందిన నందిమండలం రవిచంద్ర రాజు ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉండడంతో వైసీపీ రాజ్యసభ సభ్యులు మేడ రఘునాథరెడ్డి లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఐసీయు లో చికిత్స పొందుతున్న రవిచంద్ర పరిస్థితిని కుటుంబ, మండల వైసీపీ నేతలు, కుటుంబ సభ్యులు ఎంపీ దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే స్పందించిన మేడా రఘునాథ్ రెడ్డి లక్ష రూపాయల చెక్కును వారికి పంపించారు. ఈ మేరకు రవిచంద్ర కుటుంబ సభ్యులు ఎంపీకి కృతజ్ఞతలు తెలిపారు. ఆపదలో ఆదుకున్నందుకు ధన్యవాదాలు తెలియజేశారు.

## ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ తొలగింపు

సిద్ధవటం ఫిబ్రవరి 28 ప్రభాతవార్త



మండలంలోని, మాధవరం,1 గ్రామపంచాయతీ, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్, రాజేష్‌ను తాత్కాలికంగా విధుల నుండి తొలగించినట్లు ఉపాధి హామీ ఏపీవో నర్సింహులు తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ మండల అభివృద్ధి అధికారి ఫణి రాజకుమారి ఆదేశాల మేరకు ఇతనిపై తాత్కాలిక తొలగింపు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. హసీనా బేగం బదులు, వెంకటలక్ష్మి ఇల్లు చూపించిన కారణంగా, పద్మావతికి బదులు, హామీద ఇల్లు చూపించినందుకు సంబంధిత డబ్బులు ఒకరిది మరొకరికి చెల్లించినందుకు అతనిపై వేటు వేశామని ఇదంతా సోషల్ ఆడిటింగ్‌లో నిజాలు వెలుగులోకి వచ్చాయని అతనిపై గ్రామంలో విచారణ చేపట్టడం జరిగిందన్నారు. అయితే ఏడు రోజుల్లో ఫీల్డ్ అసిస్టెంట్, రికవరీ డబ్బులు విజయవాడ సిఆర్డి కమిషనర్ చెల్లించి కడప ఉపాధి హామీ పీడీకి సంజాయిషి ఇవ్వాలని ఏపీవో నరసింహులు అన్నారు.

## నోరు జారితే వెనక్కి తీసుకోలేము

(అన్నమయ్య ప్రతినిధి ప్రభాతవార్త)

డబ్బు పోయిన తిరిగి సంపాదించుకోవచ్చు, జబ్బు చేసినా తిరిగి నయం చేసుకోవచ్చు, కానీ. నోరు జారితే తిరిగి వెనక్కి తీసుకోలేమని మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి రాజంపేట నియోజకవర్గ ప్రెసిడెంట్ జి. గుల్జార్ భాష అన్నారు. ప్రజా క్షేత్రములో ఉండేవారు. నైతిక విలువలు కోల్పోతే దాని పర్యవసానం కచ్చితంగా అనుభవించాల్సిందేనన్నారు. ఆనాడు అధికారం ఉందని అడ్డు అదుపు లేకుండా నోరు పారేసుకున్న పోసాని కృష్ణ మురళి చంద్రబాబు నాయుడుని, పవన్ కళ్యాణ్, లోకేష్ పైన వ్యక్తిగత బూతులు మాట్లాడి నేడు కథకటాలపాలైనారనన్నారు. కావున రాజకీయాలు శాశ్వతము కాదు, అధికారము శాశ్వతము కాదు, అధికారంలో ఉన్నామని గర్వము తలకెక్కించుకోకూడదన్నారు.

## శిల్పారామాన్ని మరింత అభివృద్ధి చేస్తాం

కడప కార్పొరేషన్ ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:



శిల్పారాన్ని మరింతగా అభివృద్ధి చేస్తామని రాష్ట్ర శిల్పారామముల ప్రధాన పరిపాలన అధికారి వి.స్వామి నాయుడు అన్నారు. కడప శిల్పారామంను శుక్రవారం రాష్ట్ర శిల్పారామముల ప్రధాన పరిపాలన అధికారి వి.స్వామి నాయుడు సందర్శించారు. బోటింగ్ ఐలాండ్ చుట్టూ బోగాను, పూల మొక్కలను, పబ్లిక్ కూర్చోవడానికి సిమెంట్ బెంచ్ లను ఏర్పాటు సిబ్బందిని ఆదేశించారు. అనంతరము ఆంఫి థియేటర్ నందు సౌండ్ సిస్టంను పరిశీలించినారు. కొని ఏరియాలలో జంగిల్ క్లియరెన్స్ చేస, స్థలంలలో పూల మొక్కలు ఏర్పాటు చేయాలన్నారు. స్టోర్ రూమ్ ను హ్యాండీ క్రాఫ్ట్ క్రింద మార్చమన్నారు. స్టోర్ రూమ్‌లో వున్న స్క్రాప్ ఐరన్ యాక్షన్ రూపంలో ఇవ్వాలని చెప్పారు.

## గంగమ్మతల్లికి వెండి వస్తువుల వితరణ

లక్కిరెడ్డిపల్లి : ఫిబ్రవరి 28 ప్రభాతవార్త



మండలం అనంతపురం గ్రామంలో వెలసిన అనంతరం అనంతపురం గంగమ్మ తల్లికి లక్ష రూపాయలు విలువ చేసే వెండి కిరీటం, శులం, హస్తము, వస్తువులను చక్రాయపేట మండలం దేవరగుట్టపల్లి మాజీ సర్పంచ్ సానే సుబ్బరామయ్య ఆయన కుమారులు సానే సురేంద్ర, సానే రాజశేఖర్,సానే రాహుల్ వితరణ చేసారు. దేవరగుట్టపల్లి చెందిన గంగమ్మ భక్తుడు సానే సుబ్బారామయ్య ఈఓ కే శ్రీనివాసులుకు లక్ష విలువ చేసే వెండి వస్తువులు అందచేశారు. సానే సుబ్బారామయ్య కుటుంబానికి దేవాదాయ శాఖ నుండి అమ్మవారి పసుపు కుంకుమ ప్రసాదం ఇచ్చి శాలవా కప్పి సన్మానం చేసారు. ఈ కార్యక్రమంలో ఆలయపూజారి చెల్లు గంగరాజు యాదవ్, ఆదిమూలపు రెడ్డిశేఖర్, గురుస్వామి వెంకటేష్, దశరథ రాయలు, యనమల విశ్వనాథ్, కావాలి ఆంజనేయులు, భక్తులు పాల్గొన్నారు.

## ఎఐటిఎస్‌లో ఘనంగా సైన్స్‌ఫేర్ వేడుకలు



(అన్నమయ్య ప్రతినిధి ప్రభాతవార్త )

అన్నమాచార్య విశ్వవిద్యాలయంలో శుక్రవారం జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. భారతదేశంలో విజ్ఞానం, పరిశోధన రంగాల అభివృద్ధికి ఈ దినోత్సవం కీలకమైనదని ప్రో వైస్ ఛాన్సర్ సి. అభిషేక్ రెడ్డి అన్నారు. విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉద్దేశించి ఒక అవగాహన పరీక్ష (ఆబ్జెక్టివ్ టెస్ట్) నిర్వహించబడింది, ఇందులో మొత్తం 67 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పరీక్షలో పీ. రుద్రా రెడ్డి (ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ విభాగం)మొదటి బహుమతి గెలుచుకోగా, పీ. లక్ష్మీ ప్రసన్న (కంప్యూటర్ సైన్స్ - ఐటీ విభాగం) రెండవ బహుమతిని, జి. చంద్ర శేఖర్ యాదవ్ (ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ విభాగం) మూడవ బహుమతిని అందుకున్నారు. విజేతలకు బహుమతులను ప్రోచాన్సలర్ సి . అభిషేక్ రెడ్డి, డా. ఎల్. ఓబులపతి (ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్, డా. బి. శ్రీనివాసులు అందజేశారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో విజ్ఞాన పరిశోధనపై ఆసక్తిని పెంపొందించేందుకు దోహదపడిందని నిర్వాహకులు తెలిపారు.

## వక్ఫ్‌బోర్డు పేరుతో అక్రమించే వారిపై చర్యలు తీసుకోవాలి

మదనపల్లె, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :



డిఎస్పికి ఫిర్యాదు చేస్తున్న ముస్లిం మతపెద్దలు

టిప్పు సుల్తాన్ వక్ఫ్ భూముల్లో అక్రమంగా ప్రవేశించారని ప్రయత్నిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ముస్లిం మతపెద్దలు ఎమ్మెల్యే షాజహాన్‌బాషా ఆధ్వర్యంలో డిఎస్పి దర్బార్ కొండయ్యానాయుడుకు ఫిర్యాదుచేశారు. శుక్రవారం ప్రార్థనా అనంతరం మైనార్టీ ముస్లిం సోదరులు టిప్పు సుల్తాన్ మైదానం నుంచి బెంగుళూరు బస్టాండు వరకు ర్యాలీగా వచ్చి డిఎస్పికి ఫిర్యాదుచేశారు. ఈ సందర్భంగా ముస్లిం సంఘాల నేతలు మాట్లాడుతూ తప్పుడు డాక్యుమెంట్లును సృష్టించి రిజిస్ట్రేషన్‌లు చేసి వక్ఫ్‌బోర్డు భూములు మావేనని దోచుకోవాలని ప్రయత్నిస్తున్నారన్నారు. వీరిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ భూములు వక్ఫ్‌కు సంబంధించినవి అని, దీనిపై సర్వహక్కులు జామియా మసీదుకు చెందాతాయని ఓఎస్ నెంబర్ 33/94లో 2005లోనే మదనపల్లె సీనియర్ సివిల్ కోర్టు తీర్పు ఇవ్వడం జరిగిందన్నారు. అయినప్పటికి కొందరు తప్పుడు ప్రచారం చేస్తూ, సమాజంలో అలజడి సృష్టించడానికి ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు.

## 6537 పక్కా ఇండ్లు పూర్తి చేశాం

తంబళ్లపల్లె ఫిబ్రవరి 28 ప్రభాతవార్త ః



హౌసింగ్‌పై సమీక్ష జరుపుతున్న ఈఈ

నియోజకవర్గంలోని ఆరు మండలాలలో 2025 ఆర్థిక ఏడాదికి సంబంధించి 12389 పక్కా గృహాలకుగాను 6537 గృహాలు పూర్తి చేసి బిల్లులు లబ్ధిదారులకు పంపిణీ చేశామని తంబళ్లపల్లె మండలంలో 2042 గృహాలకుగాను 1597 గృహ నిర్మాణాలు చేపట్టి లబ్ధిదారులకు బిల్లులు పంపిణీ జరిగినట్లు హౌసింగ్ ఈఈ రమేష్ బాబు తెలిపారు. శుక్రవారం ఆయన ఎంపీడీవో ఉపేందర్‌రెడ్డి, హౌసింగ్ డిఇ వెంకటరెడ్డి, ఈఓఆర్‌డి దిలీప్ కుమార్ నాయక్, ఏఈ సుజాత లతో కలిసి ఇంజినీరింగ్ అసిస్టెంట్లతో సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పక్కా గృహాల నిర్మాణాల పనితీరుపై ఇంజినీరింగ్ అసిస్టెంట్లు క్షేత్రస్థాయిలో పరిశీలన మొక్కుబడిగా చేయడం సరికాదన్నారు. పక్కాగృహాల నిర్మాణాల లబ్ధిదారుల సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందించి గృహాలు త్వరగా పూర్తి చేయడానికి సహకరించాలన్నారు. మార్చిలోగా పక్కా గృహాల నిర్మాణాలపై ఇంజినీరింగ్ అసిస్టెంట్ పూర్తిస్థాయిలో పనిచేసే త్వరగా ఇండ్ల నిర్మాణాలు చేపట్టడానికి కీలకంగా పని చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ సమీక్షలో మండలంలోని ఇంజినీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ విజ్ఞానశాస్త్ర దినోత్సవం



మదనపల్లె క్రైమ్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త.

జాతీయ విజ్ఞాన శాస్త్ర దినోత్సవం శుక్రవారంశ్రీ జ్ఞానంబికా డిగ్రీ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. గురు ప్రసాద్, ముఖ్య అతిథులు డాక్టర్ దీపలు సివి రామన్ చిత్రపటం పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్త డాక్టర్ దీప మాట్లాడుతూ భారత భౌతిక శాస్త్రవేత్త సర్ సివి రామన్, 1928 ఫిబ్రవరి 28 న రామన్ ప్రభావాన్ని కనుగొన్నందుకు గుర్తుగా ప్రతి సంవత్సరము ఈ రోజున జాతీయ సైన్స్ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు. ఈ ఏడాది జరుపుకునే జాతీయ సైన్స్ దినోత్సవం యొక్క థీమ్ వికసిత్ భారత్ కోసం సైన్స్ మరియు ఇన్నోవేషన్‌లో ప్రపంచం నాయకత్వం కోసం భారతీయ యువతకు సాధికారత కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ రమాదేవి, బయలాజికల్ సైన్స్ హెచ్ ఓ డి డాక్టర్ రమ్య, వైస్ ప్రిన్సిపాల్ రాఘవేంద్ర కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

## యువతకు సాధికారత కల్పించడం




మైదుకూరు, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ కార్యక్రమాన్ని వైస్ ప్రిన్సిపల్ సుభాన్ సాహెబ్ అధ్యక్షతన నిర్వహించారు. కళాశాలలోని విద్యార్థులకు రోల్‌ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఫర్ వికసిత్ భారత్ అనే అంశం పట్ల వ్యాసరచన పోటీలను డాక్టర్ సి. నరసింహారావు విద్యార్థులకు నిర్వహించారు. అదే అంశం పట్ల విద్యార్థులకు ఉపన్యాస పోటీలను రసాయన శాస్త్ర అధ్యాపకులు అయ్యవారు రెడ్డి నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ సుభాన్ సాహెబ్ మాట్లాడుతూ సర్ సివి రామన్ భౌతిక శాస్త్రంలో నోబెల్ బహుమతి పొందిన మొట్టమొదటి ఆసియా వాసిని తెలియజేశారు. నోబెల్ బహుమతి పొందిన రెండవ భారతీయుడుగా తొలి దక్షిణాత్యుడు సర్ సివి రామన్ నిలిచారు తెలియజేశారు. చరిత్ర అధ్యాపకులు రామేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు సైన్స్ పట్ల అవగాహన కలిగి మూఢనమ్మకాలకు అంద విశ్వాసాలకు దూరంగా ఉండాలని తెలియజేశారు. వృక్షశాస్త్ర అధ్యాపకులు డాక్టర్ పివి కృష్ణారెడ్డి మాట్లాడుతూ 2025 జాతీయ దినోత్సవ సారాంశమైన ఎంపవరింగ్ ఇండియా యూత్ ఫర్ గ్లోబల్ లీడర్షిప్ ఇన్ సైన్స్ అండ్ ఇన్నోవేషన్ ఫర్ వికసిత్ భారత్ అన్న అంశం పట్ల మాట్లాడుతూ, యువత పరిశోధనా మరియు నూతన ఆవిష్కరణ పట్ల దృష్టి సాధించాలని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమాన్ని కళాశాలలోని అన్ని సైన్స్ విభాగాలు కలిసి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గణిత శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ నవనీశ్వర్ రెడ్డి, సీనియర్ అద్యాపకులు సుబ్బరాయుడు, రాధా రామ్, అనురాధ లక్ష్మి మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## దాడికి పాల్పడ్డ నిందితుడు అరెస్ట్

మదనపల్లి క్రైమ్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త.



రెవెన్యూ అధికారులపై దాడికి పాల్పడిన నిందితున్ని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు మదనపల్లి డిఎస్పి కొండయ్య నాయుడు తెలిపారు. శుక్రవారం పట్టణ సమీపంలోని తటివారిపల్లి జంక్షన్ వద్ద ఉన్న నిందితున్ని అదుపులోకి తీసుకున్నామన్నారు. డీఎస్పీ కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మదనపల్లి పట్టణం శివాజీ నగర్ కు చెందిన అంబటి చలపతి (45) దేవత నగర్ వద్ద ప్రభుత్వ భూమిని ఆక్రమించుకుని నిర్మాణాలు చేపట్టినట్లు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదులు వచ్చాయి. దీంతో ఈనెల 26వ తేదీ రెవెన్యూ ఆర్ ఐ స్వామి, వీఆర్వో ప్రదీప్ లు జెసిబి సాయంతో అక్రమ నిర్మాణాన్ని తొలగిస్తుండగా, చలపతి, ప్రదీప్, రమణయ్యలు అడ్డుకున్నారు. జెసిబి కి నిప్పు పెట్టడంతో పాటు, రెవెన్యూ అధికారులపై కొడవలితో దాడికి పాల్పడ్డాడు. రెవిన్యూ అధికారుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన తాలూకా సిఐ కళా వెంకటరమణ దర్యాప్తు చేపట్టారు. ఈ కేసులో మొదటి ముద్దాయి అయినా చలపతిని శుక్రవారం అదుపులోకి తీసుకొని రిమాండ్ కు తరలించామని డిఎస్పి తెలిపారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ ప్రభుత్వ భూమిని ఎవరు ఆక్రమించిన చర్యలు తప్పవని హెచ్చరించారు. డీఎస్పీ వెంట సిఐలు కళా వెంకటరమణ, రూరల్ సి సత్యనారాయణ, తాలూకా ఎస్ఐ గాయత్రి, సిబ్బంది ఉన్నారు.

## గ్రామపంచాయతీ రికార్డుల తనిఖీ

ముద్దనూరు, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:

జమ్మలమడుగు డిఎల్‌పిఓ తిమ్మక్క శుక్రవారం ముద్దనూరు గ్రామపంచాయతీ కార్యాలయం మరియు డి ఎన్ పల్లె దగ్గర ఉండి చెత్త నుండి సంపద తయారీ కేంద్రమును పరిశీలించారు.అనంతరం రాబోయే వేసవికాలంలో నీటి ఎద్దడి లేకుండా చూడాలని,పారిశుద్ధం మరియు వీధిలైట్ల పై ప్రత్యేక దృష్టి సారించాలని ఈ ఓ పీ ఆర్డీ వీరభద్రుదుని తెలిపారు . యామవరం మరియు చిన్న దుద్యాల గ్రామపంచాయతీలలో గల చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలను పరిశీలించి, వెంటనే వాటిని ఉపయోగంలోనికి తీసుకురావాలని సంబంధిత పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఈ ఓ నరసింహులు మరియు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



## బంగారు చైన్ చోరీ

నిమ్మనపల్లె, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :

ఓ మహిళ మెడలో నుంచి బంగారు గొలుసు గుర్తు తెలియని వ్యక్తులుచోరీ చేసిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. గురువారం నిమ్మనపల్లె మండలంలోని ముష్టూరు పంచాయితీ వలసపల్లెకు చెందిన నారాయణరెడ్డి భార్య ఓబులమ్మ(65) మదనపల్లెకు వెళ్ళేందుకు మర్రిబండ బస్సుస్టాప్ వద్ద ఉండగా గుర్తు తెలియని వ్యక్తులు ద్విచక్రవాహనంపై వచ్చి మెడలోని గొలుసు లాక్కెళ్ళారు. దాదాపు 25గ్రాముల గల గొలుసు సుమారు.2లక్షలు విలువ ఉంటుందని తెలిపారు. ఈమె ఫిర్యాదు మేరకు ఎస్ఐ తిప్పేస్వామి కేసు నమోదు చేసినట్లు తెలిసింది.

## నేటి నుంచి ఇంటర్ పరీక్షలు ప్రారంభం

నిమ్మనపల్లె, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :

మండల కేంద్రంలోని నిమ్మనపల్లెలో జూనియర్ కళాశాలలో శనివారం నుంచి ఇంటర్ పరీక్షలు నిర్వహించనున్నట్లు డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్ చంద్రశేఖర్ తెలిపారు. ఈ సెంటర్లలో 201మంది విద్యార్థిని, విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు ఆయన తెలిపారు. ఉదయం 9గంటలకే పరీక్షలకు హాజరుకావాలని ఆయన తెలిపారు.

## డిఎంఎఫ్ నిధులతో త్రాగునీటి పైపులైన్ ఏర్పాటు

యర్రగుంట్ల ఫిబ్రవరి 28 ప్రభాత వార్త



నగర పంచాయతీ పరిధిలో తాగునీటి ఎద్దడికి శాశ్వత పరిష్కారం రానుంది. జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి సారథ్యంలో సుమారు రూ.3 కోట్లతో త్రాగునీటి పైపులైను ఏర్పాటు చేస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ శేష ఫణి తెలిపారు. ఈరోజు వినాయకనగర్‌లో త్రాగునీటి పైపులైన్ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు పట్టణంలో నీటి ఎద్దడి తీవ్రంగా ఉన్న పలుకాలనీలలో పైపులైనులను వేస్తున్నామన్నారు. జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి ప్రత్యేక చొరవతో యర్రగుంట మున్సిపాలిటీకి డిఎంఎఫ్ నిధులు మంజూరి చేయించారని తెలిపారు. వినాయక నగర్, ఏరువాక గంగమ్మ గుడి వీధి, పుష్పగిరి మాన్యం తదితర వీధిలలో ఈ పైపులను పనులకు మంజూరు చేసినట్లు తెలిపారు. ప్రస్తుత ఈ పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. ఈ పైపులను వేసే చోట నీటి కుళాయిలు బిగిస్తామని తెలిపారు. పెండింగ్ నీటి ఇంటి పనులను చెల్లించిన వారికి కొళాయి కనెక్షన్ ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంచార్జ్ ఏఈ సంతోష్ కుమార్ లు పాల్గొన్నారు.

## ఇన్స్టిట్యూషన్ ఇన్నోవేషన్స్ సెల్ ప్రారంభం




కురబలకోట ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

మండలం అంగళ్లు సమీపంలో ఉన్న విశ్వం ఇంజనీరింగ్ కాలేజ్ నందు 28 ఫిబ్రవరి నేషనల్ సైన్స్ డే సందర్భంగా విశ్వం ఇంజనీరింగ్ కళాశాల నందు విశ్వం ఇన్నోవేషన్ మరియు ఎంటర్ప్రెనర్షిప్ హబ్ ను ప్రారంభించారు.ఈ కార్యక్రమంను అన్ని విభాగాల విద్యార్థుల చేతుల మీదుగా ఇన్నోవేషన్ హబ్బును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఛైర్మన్ శ్రీ ప్రభాకర్ రెడ్డి ప్రిన్సిపల్ దీ. రమణ రెడ్డి కృష్ణ కిషోర్ విచ్చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం యొక్క లోగోను ఆవిష్కరించారు. తదనంతరం డాక్యుమెంటరీ షార్ట్ ఫిల్మ్ ప్రదర్శించబడింది, ఇందులో క్లబ్ యొక్క దృష్టి, లక్ష్యాలు మరియు భవిష్యత్తులో చేపట్టే కార్యక్రమాలు వివరించబడ్డాయి. విశ్వం ఇంజనీరింగ్ కాలేజ్ ఛైర్మన్ మరియు ప్రిన్సిపల్ విద్యార్థులు ఇలాంటి వేదికలను ఉపయోగించుకుని ప్రాక్టికల్ నాలెడ్జ్ ను అభివృద్ధి చేసుకోవాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో 500 పైగా విద్యార్థులు పాల్గొని తమ ఆసక్తిని మరియు ప్రతిభను ప్రదర్శించారు. ఈ కార్యక్రమం ద్వారా అనంత అవకాశాలను పొందవచ్చును మరియు విద్యార్థులకు ఒక కొత్త మార్గాన్ని చూపిస్తూ, భవిష్యత్తులో యువ ఆవిష్కర్తలను తీర్చిదిద్దే దిశగా ముందుకు సాగుతుంది అని తెలియజేశారు.

## ఘనంగా టైలర్స్ దినోత్సవం



యర్రగుంట్ల ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

స్థానిక నాలుగు రోడ్ల కూడలిలో టైలర్లు శుక్రవారం టైలర్‌ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్మిక నాయకులు రాధాకృష్ణ, మాట్లాడుతూ ఉపాధి లేక ట్రైలర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. టైలర్ల సంఘం అధ్యక్షులు వీరాంజనేయులు మాట్లాడుతూ రెడీమేడ్ వస్త్రాల కారణంగా టైలర్‌లకు ఉపాధి లేకుండా పోయిందని, ఉపాధ్యక్షులు రఘురామి రెడ్డి మాట్లాడుతూ పండగల సందర్భంలోనే కొద్దిపాటి వస్త్రాలు వస్తున్నాయని మిగిలిన సమయాల్లో ఉపాధి లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. గుర్తింపు కలిగిన టైలర్లకు సబ్సిడీ కింద కుట్టు మిషన్లు జిగ్ జాగ్ మిషన్లు అందించాలని, కుట్టుమిషన్ సెంటర్లు ఏర్పాటు చేసి టైలర్ల వృత్తి పెంపొందించాలని సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి, ఆదుకోవాలని వారు ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యేని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రైలర్లు నన్నే, మాబు, బ్రహ్మం, కాసిం, రవి, ప్రతాప్, సుబ్బారెడ్డి, రఫీ, రియాజ్, పెద్ద నన్నే తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

సిద్ధవటం ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:

జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా మండలంలోని వెంకటేశ్వరపురం ఎం.పి.యు.పి స్కూల్లో జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో సర్ సి.వి. రామన్ చిత్రపటానికి పూలమాలవేసి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు సమీర్ బాష మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని తద్వారా కొత్త విషయాలను తెలుసుకోవాలని, సైన్స్ జగతికి మూలం కాబట్టి సైన్స్ విషయంలో అవగాహన పెంచుకుని శాస్త్రవేత్తలుగా ఎదగాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ప్రధానోపాధ్యాయులు రామ కేశవ మాట్లాడుతూ ఈరోజు జన విజ్ఞాన వేదిక కూడా ఆవిర్భవించిన రోజు అని తెలిపారు. సైన్స్ ఉపాధ్యాయులు సుధాకర్ మాట్లాడుతూ సర్ సి.వి. రామన్ ఈరోజే ఖిరామన్ ఎఫెక్ట్‌ఖి ను కనుగొన్న రోజని ఇందుకుగాను ఆయనకు నోబెల్ బహుమతి కూడా వచ్చిందని తెలిపారు. సలసల కాగే వేడి నూనెలో నుంచి వట్టి చేతులతో బజ్జీలను బయటికి తీసి అందరిని ఆశ్చర్యపరిచారు. మూఢనమ్మకాల వ్యతిరేక చట్టాన్ని తీసుకురావాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆ తర్వాత జరిగిన కార్యక్రమంలో ఉపాధ్యాయులందరూ కలిసి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సమీర్ భాషకు చిరు సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రామ కేశవ, సైన్స్ ఉపాధ్యాయులు సుధాకర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## కలెక్టర్‌ను కలిసిన తెలుగుయువత అధ్యక్షులు

మదనపల్లె, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :



పుష్పగుచ్చం అందజేస్తున్న దృశ్యం

జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరిని తెలుగుయువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్‌చినబాబు శుక్రవారం మదనపల్లె తహశీల్దార్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా కలెక్టర్ కు ఆయన పుష్పగుచ్చం అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా రెవెన్యూ సమస్యల గురించి ఆయన కలెక్టర్ దృష్టికి తెచ్చారు. సామాన్య ప్రజలు ఎదుర్కొంటున్న భూసమస్యలను పరిష్కరించాలని కోరారు. ప్రభుత్వ భూముల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు. పి-4సర్వే, పిజిఆర్ఎస్ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆయన కలెక్టర్ దృష్టికి తెచ్చారు.

## ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు



గాలివీడు, ఫిబ్రవరి 28(ప్రభాతవార్త):

జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రమైన గాలివీడులో గౌతం పాఠశాల, రవిచంద్ర సీనియర్ సెకండరీ స్కూల్ మరియు జూనియర్ కళాశాలల్లో విద్యార్థులు పలు రకాల సైన్స్ నమూనాలను తయారు చేసి ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి మండల వెటర్నరీ డాక్టర్ భాస్కర్ సైన్స్ ప్రదర్శనలను తిలకించి విద్యార్థులు తయారు చేసుకుని వచ్చిన ప్రయోగాలపై అడిగి తెలుసుకుని విద్యార్థులను అభినందించారు. ముందుగా ఆయన సైన్స్ ఎగ్జిబిషన్ ప్రారంభించి ప్రముఖ భౌతిక శాస్త్రవేత్త సర్ సివి రామన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాస్త్రవేత్త రామన్ ఎఫెక్ కనుగొని భౌతికశాస్త్రంలో ప్రతిష్టాత్మకమైన నోబెల్ బహుమతిని సాధించారని ఆయన కొనియాడారు. కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం షింటో ఇమ్మానేయుల్, సైజుథామస్, పాఠశాల ప్రిన్సిపల్ లిజాజాయ్, సైన్స్ ఉపాధ్యాయులు ఆంజనేయులు, స్వప్న, మీన, అమ్మాజీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వీఆర్ఏలు ధర్నా



తహశీల్దారు కార్యాలయం ముందు నిరసన తెలుపుతున్న వీఆర్ఏలు

పీలేరు, ఫిబ్రవరి 28 ప్రభాతవార్తః

పీలేరు మండల రెవెన్యూ సేవకులు (వీఆర్ఏ) పీలేరు తహశీల్దారు కార్యాలయం ఎదుట శుక్రవారం ధర్నా నిర్వహించారు. వీఆర్ఏల సంఘం మండలాధ్యక్షులు రత్నయ్య మాట్లాడుతూ గ్రామసేవకులమైన మేము విధుల్లో భాగంగా ప్రతిదినం తహశీల్దారు కార్యాలయానికి వచ్చి కార్యాలయ ఆవరణం అంతా శుభ్రం చేస్తూ అవసరం మేరకు రెవెన్యూ అధికారులకు అందుబాటులో ఉంటున్నామన్నారు. యధావిధిగా శుక్రవారం కార్యాలయానికి వచ్చిన పరిశుభ్రం చేస్తుండగా తహశీల్దారు భీమేశ్వరరావు వచ్చి మీరంతా ఏమి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేయడం బాధాకరమన్నారు. ప్రజల సమక్షంలో వీఆర్ఏలను తక్కువ చేసి అవహేలనగా మాట్లాడం ఎంతవరకు సంజసమన్నారు. ప్రజల నుంచి వచ్చే అర్జీలను పరిష్కరించేందుకు వీఆర్ఓలతో సమన్వయం చేసుకుంటూ సమస్యలు పరిష్కరించేందుకు ప్రత్యక్షంగా పాలుపంచుకుంటూ ఉంటున్నామన్నారు. ఇలాంటి సందర్భంలో అకారణంగా కోపోద్రోక్తుడవుతున్న తహశీల్దారు తమపై జులుం ప్రదర్శించడం సహించబోమని భవిష్యత్తులో ఇదే కొనసాగితే ఉన్నతాధికారులకు సైతం ఫిర్యాదు చేయడంలో వెనుకాడబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాగరాజ, ధనలక్ష్మి, మాధవి, ఆంజినేయులు, మురళి, నాగేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారం కొరకు సమయం పెంచాలి

### సచివాలయాల సర్వేయర్ల మొర ఆలకించండి



జిల్లా అధికారులను కలిసిన సచివాలయ సర్వేయర్ల

పీలేరు, ఫిబ్రవరి 28 ప్రభాతవార్తః


సచివాలయంలో పనిచేస్తూ గ్రామ సభలలో వచ్చిన అర్జీలతో పాటు అనునిత్యం అనేక రకాల అర్జీలను సకాలంలో పరిష్కరిస్తూ భూ సమస్యల పరిష్కారం కొరకు ఉదయం నుంచి సాయంత్రం వరకు గ్రామాలలో సమస్యలు పరిష్కరిస్తున్నామని ఆసమస్యల పరిష్కారం కొరకు సమయం చాలకపోవడంతో మరి కొంత సమయంపెంచాలని అదేవిధంగా పని ఒత్తిడి తగ్గించాలని పలువురు జిల్లాలోని సచివాలయాల సర్వేయర్లు కలెక్టరుకు మొరపెట్టుకున్నట్లు పీలేరు సచివాలయ సర్వేయర్లు తెలిపారు. ఈసందర్భంగా వారు ప్రభాతవార్తతో మాట్లాడుతూ పీలేరు మండలంలో ఇప్పటికే 350 వివిధ రకాల సమస్యల అర్జీలు వచ్చాయని వాటిలో 250 సమస్యలు పరిష్కరించామని మరి వంద సమస్యలను కూడా త్వరలో పరిష్కారం చూపేందుకు కషిచేస్తున్నామని వారు తెలిపారు. సమస్యల పరిష్కారంలో రెవెన్యూ అధికారులు చేయూత నిచ్చి చొరవ చూపాలని వారు కోరారు. అర్జీల సమస్య పరిష్కారం కొరకు సర్వేయర్లతో పాటు వీఆర్వోలు సమస్యలు ఉన్న చోటకు వెళితే సమస్య పరిష్కరించేందుకు మార్గం సులభం అవుతుందని వారు తెలిపారు. సమస్యల పరిష్కారం సమయం కేటాయిస్తే మరోసారి సమస్య రాకుండా పరిష్కరించేందుకు మార్గం ఉంటుందని వారు అన్నారు.

**మహిళా సర్వేయర్లకు సమయం కేటాయించండి:**

మండలంలోనే కాకుండా జిల్లాలో కూడా సచివాలయంలో మహిళా సర్వేయర్లు ఎక్కువగా ఉండటం వారిని ఉదయం నుంచి సాయంత్రం వరకు పనిలో పని కుటుంబ సమస్యలు కూడా పరిష్కరించలేకున్నామని, ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు సమయం కేటాయిస్తే తమ కుటుంబ సమస్యలతో పాటు ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు కషిచేసేందుకు ప్రయత్నిస్తామని అదేవిధంగా పని ఒత్తిడి తగ్గించి సమస్యల పరిష్కారం కొరకు సమయం కేటాయించి పెంచాలని వారు కోరారు. జిల్లా కలెక్టరును కలిసిన వారిలో చంద్రశేఖర్‌రెడ్డి, మనోజ్, వినోద్, దేవీ అమత, ప్రబంద, అన్నపూర్ణ, శిరీషా, బాలకష్ణ, ఉమాపతి సుకుమార్‌లు పాల్గొన్నారు.

## అత్తిరాలలో వైభవంగా త్రేతేశ్వర స్వామి రథోత్సవం

రాజంపేట అర్బన్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:



జిల్లాలో ప్రఖ్యాత పుణ్యక్షేత్రమైన అత్తిరాల కామాక్షి సమేత త్రేతేశ్వర స్వామి రథోత్సవం వైభవంగా జరిగింది. శుక్రవారం కామాక్షి సమేత త్రేతేశ్వర స్వాములకు ప్రత్యేక పూజల అనంతరం ఉత్సవ వరులను రథంపై ఓం నమశ్శివాయ నినాదాల మధ్య రథోత్సవం ప్రారంభమైంది. గోవింద నామ స్మరణతో పాటు పంచాక్షరి మంత్రం పట్టిస్తూ భక్తులు వేలాదిగా రథోత్సవంలో పాల్గొన్నారు. రథోత్సవం అనంతరం భక్తులకు పలువురు దాతలు అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. మరోవైపు దేవదాయ శాఖ అధికారులు రథోత్సవం సంధర్భంగా నామ మాత్రం ఏర్పాట్లు కూడ చేయలేదు.

# క్రమశిక్షణతో కూడిన విద్యతోనే ఉన్నతస్థానం

**బద్వేల్ అర్బన్ ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :**



ప్రతి విద్యార్థికి క్రమశిక్షణతో కూడిన విద్యతోనే ఉన్నత స్థానం లభిస్తుందని బద్వేలు ఎంఈఓలు ఎన్.చెన్నయ్య, డి.ప్రమీలలు పేర్కొన్నారు. శుక్రవారం బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని చిన్నకేశంపల్లె ఉన్నత పాఠశాల నందు పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశానికి ఎంఈఓలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ఏకాగ్రతతో చదువుపై దృష్టి పెట్టాలని, చదువుతోనే ఏదైనా సాధించవచ్చని, మనిషి మనుగడకు చదువు సంస్కారం ఎంతో అవసరమని సూచించారు. కొద్ది రోజుల్లో పదవ తరగతి పరీక్షలు ప్రారంభం అవుతాయని విద్యార్థులు చదవడం, రాయడం పై దృష్టి పెట్టాలన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి.పెంచలయ్య మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొవాలని, అందుకు తగ్గట్టుగానే తన ఆలోచన, తపన ఉండాలన్నారు. స్టాఫ్ సెక్రటరీ, తెలుగు ఉపాధ్యాయులు మాదన విజయకుమార్ మాట్లాడుతూ ఈ సమయంలో విద్యార్థులకి అత్యంత విలువైన సమయం అని, ఈ సమయాన్ని సద్వినియోగం చేసుకొని పాఠ్యంశాలను ప్రణాళిక ప్రకారంగా తయారు చేసుకొని చదువే లక్ష్యంగా పూర్తి సమయాన్ని కేటాయించుకోవాలన్నారు. కాబట్టి విద్యార్థులందరూ కష్టపడి ఇష్టంగా చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేపట్టిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో టేకూరుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎ.వి.రమణయ్య, ఉపాధ్యాయులు టి.వి.సుబ్బారావు, పి.సుబ్బరాయుడు, ఎస్.వరలక్ష్మి, ఎస్.గౌస్ బాషా, వై.రామ మోహన్, డి.ఇందిర, ఎం.నరేష్, పి.సుబ్రహ్మణ్యం, ఆర్.వెంకటసుబ్బయ్య పి.చక్రపాణి, రమణారెడ్డి, మెర్సీ పాల్, హరిప్రియ, మనోరమ, విద్యా కమిటీ చైర్మన్ రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# సైన్స్‌ఫెయిర్ వల్ల విద్యార్థుల్లో సృజనాత్మకత వెలికి వస్తుంది

**(అన్నమయ్య ప్రతినిధి ప్రభాతవార్త)**



సైన్స్ ఫేర్ వల్ల విద్యార్థుల్లో సృజనాత్మకత వెలికి వస్తుందని ముఖ్య అతిథులుగా హాజరైన అన్నమయ్య జిల్లా బిజెపి అధ్యక్షులు సాయి లోకేష్, రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు పోడుగుంట రమేష్ నాయుడులు అన్నారు. అలాగే విద్యార్థుల్లో వైజ్ఞానిక శాస్త్రం పట్ల మక్కువ పెరగడంతో పాటు అవగాహన కూడా పెరుగుతుందన్నారు. శుక్రవారం ఒంటిమిట్ట మండలం మాధవరంలోని సాయి విద్యానికేతన్ హైస్కూల్లో కళాశాల కరస్పాండెంట్ ఆనపాటి సుబ్బరాయుడు, ప్రిన్సిపల్ శివల ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ దినోత్సవ సందర్భంగా సైన్స్ ఫేర్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొని వీరు మాట్లాడుతూ పిల్లలకు చిన్న వయసులో సైన్స్ పట్ల మక్కువ కలగాలంటే వారిచేత సైన్స్ ఫేర్ కార్యక్రమాల్లో భాగంగా వివిధ రకాల ప్రాజెక్టులు వారి చేత చేయించినప్పుడే వారికి చిన్న వయసులోనే సైన్స్ పట్ల మక్కువ సమాజం పట్ల అవగాహన ఏర్పడుతుందని, మన దేశ గొప్ప సైంటిస్ట్ అయినటువంటి సివి రామన్ అని రామన్ ఎఫెక్ట్ ద్రువీకరించిన రోజునే జాతీయసైన్స్ దినోత్సవంగా భారతదేశంలో జరుపుకోవడం జరుగుతుందన్నారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెడల్స్ తో పాటు ప్రశంసా పత్రాన్ని వారు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పట్టిపోగుల ఆదినారాయణ, బిజెపి మైనార్టీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు షబ్బీర్ అహ్మద్, బిజెపి మాజీ మండల అధ్యక్షులు బాలరాజు శివరాజు, బిజెపి మండల అధ్యక్షులు భాను ప్రకాష్ రాజు, బిజెపి ఒంటిమిట్ట చెరువు చైర్మన్ పాటూరు గంగారెడ్డి, బిజెపి నాయకులు గురుజే వర్మ, పేరూరు కొండయ్య, టిడిపి నాయకులు మదనమోహన్ రెడ్డి, నాగార్జున, రోశయ్య, విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# జాతర చేరుకున్న గొల్లపల్లె గంగమ్మతల్లి

**లక్కిరెడ్డిపల్లె : ఫిబ్రవరి 28 ప్రభాతవార్త**

మండలంలోని అనంతపురం గ్రామం, గొల్లపల్లె లోని గంగమ్మ తల్లికి చెల్లు వంశీయులైన చెల్లు గంగరాజు యాదవ్, దినేష్ కుమార్ యాదవ్ లో పాటు పూజారులు సురేంద్ర యాదవ్ కుటుంబ సభ్యులు గ్రామస్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారిని ఏడాదంతా దాగిరి (బుట్ట)లో వుంచి మూసివేస్తారు. ప్రతి ఏడాది మహాశివరాత్రి నెలకు ముందు మంగళవారం పౌర్ణమి అమావాస్య రోజున దాగిరి(బుట్ట)లో వుంచి బోర్లించిన అమ్మవారిని అదే రోజున భక్తులకు దర్శనమిచ్చే విధంగా ఏర్పాటు చేసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అప్పటి నుండీ జాతరకు ముందు మహాశివరాత్రి రోజున అమ్మవారికి శుద్ధ జలంతో శుద్ధి చేసి అలంకరించి గ్రామంలో ఊరేగిస్తారు. గురువారం అమ్మవారి ఊరేగింపు వివిధ వేష దారణలు, డప్పు వాయిద్యాల మధ్య, బాణా సంచా పేలుస్తూ గంగమ్మ ఆలయంలోకి తీసుకెళ్లారు. మెడికల్ రిప్ గంగరాజు యాదవ్ వివిధ దేవుళ్ల వేషధారణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయించడంతో భక్తులను ఆకర్షింపచేసాయి. ఆలయంలోకి ప్రవేశించగానే దిబ్బం ఎత్తి పూజా కార్యక్రమాలు నిర్వహించి ఆలయంలోకి తీసుకెళ్లారు. గొల్లపల్లె గంగమ్మ తల్లి ఆలయంలోకి ప్రవేశించగానే జాతర ప్రారంభానికి సూచన ప్రాయంగా భక్తులు చెప్పుకుంటుంటారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, భక్తులు పాల్గొన్నారు.



భక్తులను ఆకర్షింపచేసిన వివిధ వేష దారణలు



గొల్లపల్లి గంగమ్మ అమ్మ వారు

# విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు



అధికారులతో సమీక్షిస్తున్న జిల్లా కలెక్టర్

**మదనపల్లె, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :**

పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కారంలో వేగవంతం చేయాలని, ప్రభుత్వ భూములకు రక్షణ కల్పించాలని, విధుల్లో నిర్లక్ష్యం వహించే రెవెన్యూ సిబ్బందిపై చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి తెలిపారు. శుక్రవారం మదనపల్లె తహాశీల్దార్ కార్యాలయాన్ని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పేదరిక నిర్మూళనలో భాగంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పి-4 సర్వేను సమర్థవంతంగా చేయాలన్నారు. ఉన్నత స్థానంలో ఉన్న పదిశాతం మంది, దిగువస్థానంలో ఉన్న 20శాంత మందిని దత్తత తీసుకొని పేదరికం నిర్మూలించే దిశగా ముఖ్యమంత్రి చర్యలు చేపడుతున్నారన్నారు. లబ్దిదారుల గుర్తింపులో సర్వేను సమర్ధవంతంగా కొనసాగించాలన్నారు. త్వరితగతిన వందశాతం సర్వే పూర్తి చేయాలన్నారు. అదే విధంగా పిజిఆర్ఎస్, రెవెన్యూ సదస్సులో అన్ని అర్జీలనుకూడా నిర్ణిత కాలపరిధిలోగా పరిష్కరించాలన్నారు. భూ సమస్యలపై సదస్సుల్లో వచ్చిన అర్జీలు పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవన్నారు. పెండింగ్‌లో ఉన్న వాటి కారణాలను తెలిపాలన్నారు. ప్రభుత్వ భూములకు రక్షణ కల్పించాలన్నారు. ప్రభుత్వ భూములు ఎవరైనా ఆక్రమిస్తే ఎలాంటి ఉపేక్షణ లేకుండా వెంటనే స్వాధీనం చేసుకోవాలన్నారు. కొండలు సమీపంలో ఉన్న ప్రభుత్వ భూములకు తగిన రక్షణ కల్పించాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగులపై దాడులు చేస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయన్నారు. ఇంటిస్థలాల పరిశీలన ప్రగతిని కూగా వేగవంతం చేయాలన్నారు. సర్వే పక్కాగా చేయాలని ఒక్కరు కూడా అనర్హులు ఉండరాదన్నారు. సమాజంలో పేదవారికి సాయం చేయడమే ఉద్యోగుల బాధ్యత అన్నారు. ఈ సమావేశంలో సబ్‌కలెక్టర్ మేఘస్వరూప్, తహశీల్దార్ దనాంజనేయులు, ఆర్ఐ శేషాద్రి, సర్వేయర్, విఆర్ఓలు, విఆర్ఏలు పాల్గొన్నారు.

# ఘనంగా సైన్స్ దినోత్సవం

**మదనపల్లె, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :**

పట్టణ సమీపంలోని పుంగనూరు రోడ్డులో ఉన్న ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. డిపార్ట్‌మెంట్‌ఆఫ్ హ్యుమన్యూటీస్ అండ్ సైన్స్‌స్, ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో సైన్స్ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగారెడ్డి మాట్లాడుతూ ఇంజనీరింగ్ అనేది సైన్స్ అప్లికేషన్ అని, విద్యార్థులు అప్లికేషన్స్‌పై దృష్టి పెట్టి కొత్త ఆవిష్కరణలు చేయాలన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ సతీష్‌బాబు మాట్లాడుతూ మొబైల్ ఫోన్‌లో నుంచి అంతరిక్ష పరిశోధనల వరకు శాస్త్రవేత్తల కృషి ఫలితమే అన్నారు. పుస్తకాలకే పరిమితం కాకుండా ప్రయోగశాలలో నిత్యజీవిత సమస్యలు పరిష్కరించడంలో శాస్త్రాన్ని ఉపయోగించుకోవాలన్నారు. హెచ్ఓడి అమరనాథ్‌రెడ్డి మాట్లాడుతూ శాస్త్రం అనేది కేవలం ఒక్క విషయం కాకుండా ఓ ఆలోచన విధంగా మారాలన్నారు. డాక్టర్ సివి.రామన్‌ను స్ఫూర్తిదాయకంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సైన్స్ కోఆర్డినేటర్ డాక్టర్ కె.శ్రీలత, వై.అరుణ్‌కుమార్‌రెడ్డి, అధ్యాపకులు, వివిధ హెచ్ఓడి విభాగాదిపతులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

# సమస్యలు పరిష్కరిస్తాం

**పీలేరు, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:**



మాట్లాడుతున్న తహశీల్దారు భీమేశ్వరరావు

ఎస్సీ గ్రామాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు కషి చేస్తామని తహశీల్దారు భీమేశ్వరరావు అన్నారు. శుక్రవారం పీలేరు మండలం మేల్లచెరువు పంచాయతీ ఎస్సీ గ్రామం నందు పౌరహక్కుల దినోత్సం నిర్వహించారు. ఈసందర్భంగా ఇదే కాలనీలో కొన్ని సంవత్సరాల కిందట మంజూరైన ఇళ్లు శిధిలావస్తకు చేరుకుంటున్నాయని వర్షాలు కురుస్తున్నాయని గ్రామస్తులు అధికారులకు వివరించారు. ఇదే సమస్యను ఉన్నతాధికారులకు నివేదిక పంపించి సమస్య పరిష్కరించేందుకు కషిచేస్తామని తహశీల్దారు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపీడీఓ శివకుమార్, హౌసింగ్ డీఈ రమణయ్య, ఎస్సై బాలకష్ణ, పాలకుంట శ్రీనివాసులు, గండికోట వెంకటేష్, గట్టప్ప, సుధాకర్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.

# అబ్బురపరిచిన విజ్ఞాన ప్రదర్శన

**పీలేరు, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:**

మండలంలోని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలో శుక్రవారం ఘనంగా సైన్సుడే జరుపుకున్నారు. విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా సైన్సు నమూనాలను తయారుచేసి విజ్ఞాన ప్రదర్శనలో పెట్టారు. పెట్టిన ప్రదర్శనలు న్యాయనిర్ణేతలను సైతం అబ్బుర పరిచాయి. శరీర భాగాలు పనిచేసే విధానం జబ్బులు వస్తే నయమయ్యేందుకు తీసుకోవాల్సిన చర్యలు నీటి శుద్ధి యంత్రాలు, గుండె జబ్బులు, డయాలసిస్, తదితర సమస్యలు ఎదురైనప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విద్యార్తులు నమూనాలను తయారుచేసి ప్రదర్శనలో పెట్టారు.



సైన్సు నమూనాలను ప్రదర్శనలో పెట్టిన విద్యార్థులు

# ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం



**మదనపల్లి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త**

పట్టణంలోని మల్లికార్జున్ సర్కిల్ శ్రీ చైతన్య టెక్నో పాఠశాలలో జాతీయ సైన్స్ డేను ఎంతో ఉత్సాహంగా నిర్వహించారు. ఈ వేడుకలను ప్రముఖ గుండె వైద్య నిపుణులు రెడ్డిభాషా గారు ప్రారంభించారు. తన ప్రసంగంలో నేటి ప్రపంచంలో సైన్స్ మరియు టెక్నాలజీ యొక్క ప్రాముఖ్యతను నొక్కిచెప్పారు. విద్యార్థులు సైన్స్ మరియు పరిశోధనలో కెరీర్‌లను కొనసాగించాలని ప్రోత్సహించారు. సంస్థ AGM సురేష్ మాట్లాడుతూ నేటి బాలలు రేపటి గొప్ప శాస్త్రవేత్తలుగా భారత అభివృద్ధిలో భాగం కావాలని పిలుపునిచ్చారు. ఆర్.ఐ శ్రీధర్ మాట్లాడుతూ సమాజంలోని మూఢనమ్మకాలను, మూఢ విశ్వాసాలను పారద్రోలే గొప్ప ఆయుధం సైన్స్ అని దానిని ప్రతి ఒక్కరు వినియోగించుకుని ముందుకు సాగాలని కోరారు. పాఠశాల ప్రిన్సిపల్ విజయలక్ష్మి మాట్లాడుతూ, "మా విద్యార్థులకు సైన్స్ విద్యలో బలమైన పునాదిని అందించడానికి మా పాఠశాల కట్టుబడి ఉందనీ,మన దేశ అభివృద్ధికి సైన్స్ మరియు టెక్నాలజీ అవసరమని మేము విశ్వసిస్తున్నామని, భవిష్యత్ శాస్త్రవేత్తలను, ఆవిష్కర్తలను రూపొందించడంలో మేము నిర్వహిస్తున్న పాత్ర మాకు గర్వకారణం."అని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు క్విజ్ పోటీలను, రంగోలి పోటీలను నిర్వహించడం జరిగింది. విద్యార్థులు ప్రదర్శించిన ప్రాజెక్టులు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో హై స్కూల్ డీన్ నూర్, సి బ్యాచ్ ఇంచార్జ్ వెంకటేష్, ప్రైమరీ ఇన్చార్జెస్ అనురాధ, మాలిని, ప్రీ ప్రైమరీ ఇన్చార్జి సిద్దిక, సైన్స్ ఉపాధ్యాయులు ,విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మానవ మనుగడకు ఆధారం మే సైన్స్



**యర్రగుంట్ల ఫిబ్రవరి 28 ప్రభాతవార్త**

మండల పరిధిలోని చిలమకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో శుక్రవారం సైన్స్ దినోత్సవ కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా లెక్చరర్ సావిత్రి మాట్లాడుతూ ఫిబ్రవరి 28 సార్ సీవీ రామన్ రామన్ ఎఫెక్ట్ కనుగొన్నట్లు ప్రకటించారు రోజు అని, 1928లో ఆయన కనుగొన్న ఈ పరిశోధనకు 1930లో ఫిజిక్స్ నోబెల్ పురస్కారం లభించిందన్నారు. భారత దేశంలో ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28వ తేదీన జాతీయ సైన్స్ దినోత్సవంగాజరుపుకుంటామన్నారు. సైన్స్ ఉపాధ్యాయులు విజయేంద్ర వాణి మాట్లాడుతూ సైన్స్ లేనిదే మానవ మానవుడా లేదని, పాఠశాల దశ నుండే విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథం కలిగి ఉండాలని అన్నారు. ఉపాధ్యాయురాలు నిర్మల మాట్లాడుతూ సైన్స్ ప్రచారంలో జన విజ్ఞాన వేదిక చేసిన కృషి అభినందనీయమన్నారు. చెప్పుముకి సంబరాలు అంటే సైన్స్ కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో సైన్స్ పట్ల ఆసక్తి కలిగించి మూఢనమ్మకాల నిర్మూలన కొరకు కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దేవిరాజు శ్రీలత, పార్వతి, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా శ్రీ వాళీశ్వర స్వామి రథోత్సవం



**రామసముద్రం, ఫిబ్రవరి28,ప్రభాతవార్త**

మండలంలోని ఆర్. నడుంపల్లి గ్రామపంచాయతీ, బల సముద్రం గ్రామ సమీపాన కొండపై వెలసిన శ్రీ వాళీశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం స్వామివారి రథోత్సవ కార్యక్రమం ఆలయ కమిటీ వారి ఆధ్వర్యంలో కన్నుల పండుగగా నిర్వహించడం జరిగింది. సందర్భంగా మండలంలోని భక్తులు మరియు కర్ణాటక రాష్ట్రం నుండి అధిక సంఖ్యలో భక్తులు స్వామి వారి రథోత్సవ కార్యక్రమంలో పాల్గొని, స్వామి వారి కృపకు పాత్రులు అయ్యారు.మరియు బలసముద్రం గ్రామానికి చెందిన డాక్టర్ మురళీమోహన్ యాదవ్ వాళీశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వారికి అర్చనలు నిర్వహించి, స్వామివారి దర్శన భాగ్యం కల్పించి తీర్థప్రసాదాలు అందజేశారు. బాణసంచాల నడుమ, డప్పు వాయిద్యాలతో అంగరంగ వైభవంగా స్వామివారి రథోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈవో రమణారెడ్డి, ఎస్సై జి. రవికుమార్, పోలీస్ సిబ్బంది, ఆలయకమిటీ అర్చకులు, నిర్వాహకులు, భక్తులు పాల్గొన్నారు.

# ఆవణి క్షేత్రం జనసంద్రం

**రామసముద్రం పిబ్రవరి28 ప్రభాతవార్త**



రామసముద్రం సమీపాన కర్ణాటక భార్డర్ ఉన్న రామలింగేశ్వర స్వామి రథోత్సవం తిలకించిడానికి తరలివచ్చిన లక్షలాది భక్తులతో ఆవణి క్షేత్రం జనసంద్రమే అయ్యింది, ఓం నమ:శివాయ హర హర మహాదేవ న్శ బోశంకర అంటూ వీధులు మార్మోగాయి, ఆవణి గ్రామ పెద్దలు రథోత్సవంను పలురకాల పుష్పములతో అలంకరణ చేసి కోలాటా లు, బళ్లారిడ్రమ్స్, సపంగీత వాయిద్యాలతో రథోత్సవం కదిలింది, పూజా కార్యక్రమాలు నిర్వహించారు,భక్తులు మొక్కులు తీర్చుకొన్నారు, కార్యక్రమంలో మండలం నుండి ప్రముఖులు, రాజకీయ నాయకులు ఆవణి మాజీ చైర్మన్ విజయకుమార్, రవి బాబు, సుబ్బారాజు, సత్య నారాయణరాజు, వెంకటేష్ రాజు, నవీన్, తమన్న, చంద్రు, హరి,పాల్గొని రథోత్సవాన్ని తిలకించారు, అలాగే ప్రముఖ పారిశ్రామిక వేత్త కల్లుపల్లె ప్రకాష్ సుమారు వేల మంది భక్తులకు అన్నధానం నిర్వహించడం జరిగింది.

# ఘనంగా రత్నం ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో సైన్స్ ఫెయిర్

**బద్వేల్ అర్బన్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**

బద్వేల్ పట్టణంలోని రత్నం ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో కరస్పాండెంట్ తలారి రత్నం, డైరెక్టర్ తలారి శ్రీనాథ్ ఆధ్వర్యంలో నేషనల్ సైన్స్ దే సంధర్బంగా సైన్స్ ఎగ్జిబిషన్ ను నిర్వహించడం జరిగింది. ఈ కార్యమునకు ముఖ్య అతిథిగా బద్వేలు మండల విద్యాశాఖాది కారి ప్రమీల విచ్చేసి విద్యార్థులు తయారుచేసిన పలు సైన్స్ నమూనాలను పరిశీలించి,విద్యార్థుల నైపుణ్యములను పరిశీలించి వారిని అభినందించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులలో అంతర్లీనంగా దాగి ఉన్న శక్తిని బహిర్గతపరిచి వారిలో మానసిక వికాసాన్ని పెంపొందించ చేయవచ్చన్నారు. ప్రస్తుత కాలంలో చదువులు అంటే కేవలం పుస్తకాలు బట్టి పట్టడమే కాదు, తాము చదివిన చదువుకు న్యాయం చేసేలా సైన్స్ ఫెయిర్ ఎగ్జిబిషన్ నిర్వహించడం జరుగుతుందని, దీని ద్వారా ఎంతో మంది బాల మేధావులు మనకు తారసపడతారన్నారు. ఈనాడు మన వారు అంతరిక్షానికి వెళ్లగలుగుతున్నారంటే అందుకు సైన్సే కారణమని, అందుకు కృషి చేసిన ఎంతోమందిని శాస్త్రవేత్తలను మనం గుర్తించాలన్నారు. సైన్స్ పై అవగాహన కలిగి ఉండడం వలన మూఢనమ్మకాలను దూరం చేయవచ్చు అన్నారు. అంతేగాక నేడు ఎన్నెన్నో సరికొత్త ప్రయోగాలు చేయగలుగుతున్నామంటే అందుకు ప్రధాన కారణం సైన్స్ అన్నారు. సైన్స్ విజ్ఞానానికి నిలువెత్తు నిదర్శనమని ఈ సైన్స్ ఫెయిర్ ద్వారా విద్యార్థులు సరికొత్త ప్రయోగాలతో తమ ప్రతిభను చాటగలగరుతారన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుబ్బయ్య, మ్యాథ్స్ టీచర్ ఆంజనేయ రాజు,ఫిజికల్ సైన్స్ టీచర్ మల్లికార్జున రావు తెలుగు పండిట్ హరి క్రిష్ణ, ఉపాధ్యాయనీలు సరోజమ్మ,,రమా దేవి, కల్పన, జయమ్మ,, బ్యూలా, రజియా, జ్యోతి, జిలాని, ప్రసన్న, హాసీనా, రాజ కుమారి మొదలగు వారు పాల్గొన్నారు.





# విద్యార్థులకు విద్యా సామాగ్రి పంపిణీ



**బద్వేల్ అర్బన్ ఫిబ్రవరి 28, ప్రభాతవార్త :**

బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని చిన్నకేశంపల్లె ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు తెలుగు ఉపాధ్యాయులు మాదన విజయ కుమార్ విద్యాసామాగ్రి పంపిణీ చేశారు. శుక్రవారం పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా విజయ కుమార్ మాట్లాడుతూ కొద్ది రోజుల్లో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రారంభం అవుతాయని, విద్యార్థులందరూ ఒత్తిడికి గురి కాకుండా పరీక్షలు రాయాలన్నారు. క్రమశిక్షణతో కూడిన విద్యతోనే భవిష్యత్తులో ఉన్నత స్థానానికి చేరుకుంటారన్నారు. బాగా చదివి పాఠశాలకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు, మంచి పేరు తీసుకురావాలన్నారు. ప్రతి సంవత్సరం విద్యార్థులకు విద్యా సామాగ్రి పంపిణీ చేస్తున్న తెలుగు ఉపాధ్యాయులు విజయకుమార్‌ను తోటి ఉపాధ్యాయులు అభినందించారు. విద్యార్థులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఘనంగా నేషనల్ సైన్స్ డే వేడుకలు

**(అన్నమయ్య ప్రతినిధి ప్రభాతవార్త )**

బోయనపల్లి లోని శాన్వి ఇంటర్నేషనల్ స్కూల్ నందు శుక్రవారం నేషనల్ సైన్స్ డే సంధర్బంగా సైన్స్ ఫేర్ ఘనంగా నిర్వహించారు. మొదటగా భౌతిక శాస్త్రవేత్త అయిన సి.వి. రామన్ ని స్మరించుకొని నేషనల్ సైన్స్ డే వేడుకలు ప్రారంభించారు. చైర్మన్ కొండూరు శరత్ కుమార్ రాజు రిబ్బన్ కటింగ్ చేసి ప్రధర్శన ను ఆరంభించారు. పిల్లలకి సైన్స్ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. పిల్లలు ప్రదర్శించిన ప్రాజెక్ట్ లను చూసి ఆనందం వ్యక్తం చేసి వారు ఉన్నతమైన స్థానానికి అధిరోహించాలని ఆకాంక్షించారు. దేశ భావిష్యత్ మీ చేతుల్లో ఉంది దానిని మీరు సద్వినియోగం చెసుకోవాలని శరత్ కుమార్ రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ సి.ఇ.ఓ శంకర్ రాజు, మేనేజింగ్ డైరెక్టర్ కొండూరు భరత్ కుమార్ రాజు, న్యాయవాదులు యన్. రెడ్డయ్య, కె.యం.ఎల్. నరసింహులు, ప్రిన్సిపల్ విజయ నిర్మల, వైస్ ప్రిన్సిపల్ జయశ్రీ, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, పిల్లలు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు



**మైదుకూరు, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:**

మండలంలోని సుంకులుగారిపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నాగలక్ష్మిదేవి ఆధ్వర్యంలో ఘనంగా సైన్స్ ఫెయిర్ నిర్వహించడం జరిగింది. ఈ సైన్స్ ప్రాజెక్టులో పాఠశాలల నుండి ఉపాధ్యాయులు,విద్యార్థులు వివిధ రకాల ప్రాథమిక స్థాయి సైన్స్ ప్రాజెక్టులు ప్రదర్శించడం జరిగింది.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మైదుకూరు నరహరి శర్మ, విద్యార్థులు ప్రాథమిక స్థాయి నుండి శాస్త్రీయ దృక్పథం కలిగి ప్రాజెక్టులు తయారు చేయడం స్ఫూర్తి దాయకం అన్నారు. నంద్యాలం పేట ప్రధానోపాధ్యాయులు జయప్రకాష్ రెడ్డి, మాట్లాడుతూ అన్ని సైన్స్ ప్రాజెక్టులు అద్భుతంగా తయారు చేశారని,బాలలు శాస్త్రవేత్తలుగా రాణించడానికి ఇలాంటి సైన్స్ వేడుకలు అవసరమని పేర్కొన్నారు. సైన్స్ ప్రాజెక్టుల విజేతలకు మరియు పాల్గొన్నవారికి మోమెంటో లను బహుమతులుగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుంకులు గారి పల్లి ప్రధానో పాధ్యాయురాలు నాగలక్ష్మి దేవి,సురేష్, మల్లేశ్వర రెడ్డి, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.

# జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు



**సుండుపల్లి, పిబ్రవరి 28, ప్రభాతవార్త:**

మండలంలోని వశిష్ట మరియు చైతన్య పాఠశాలల నందు జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు నిర్వహించడం జరిగింది. ఇరు పాఠశాల విద్యార్థులు వివిధ రకాల ప్రాజెక్టు నమూనాలు తయారు చేసి ప్రదర్శించడం జరిగింది ఆ నమూనాలలో ఉత్తమ ప్రాజెక్టు వర్క్ నమూనాను గుర్తించి విద్యార్థులకు బహుమతులు కరస్పండెంట్ డాక్టర్ కె. రెడ్డెయ్య రాజు అందజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ కె. రెడ్డెయ్య రాజు మాట్లాడుతు సి వి రామన్ ను స్ఫూర్తిగా తీసుకొని భవిష్యత్తులో గొప్ప సైన్ టిస్టులు గా ఎదగాలని విద్యార్థులను కోరారు.ఈ సందర్బంగా సైన్స్ ఉపాధ్యాలును మిగతా ఉపాధ్యాయ బృందమును విద్యార్థులను అభినందించారు.

# నేటి బాలలే రేపటి విజ్ఞానవేత్తలు..



నలంద విద్యానికేతన్ పాఠశాలలో సైన్స్ డే వేడుకలు

**లక్కిరెడ్డిపల్లి : ఫిబ్రవరి 28 ప్రభాతవార్త**

నేటి బాలలే రేపటి విజ్ఞానవేత్తలని నలంద విద్యానికేతన్ స్కూల్ కరెస్పాండెంట్ బాల సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని స్థానిక నలంద పాఠశాలలో సైన్స్ దినోత్సవ సందర్భంగా ఘనంగా సైన్స్ డే వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కరెస్పాండెంట్ బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ నేటి బాలలే రేపటి విజ్ఞానవేత్తలని కొనియాడారు. సి.వి.రామన్ తన ప్రతిభతో రామన్ ఎఫెక్ట్ ని కనుగొని, అత్యంత ప్రతిష్ఠ కరమైన నోబెల్ బహుమతిని పొందారన్నారు. అలాంటి వారిలో స్వర్గీయ డ్రా.అబ్దుల్ కలాం, గెలీలియో, జగదీష్ చంద్రబోస్, విక్రమ్ సారభాయ్ లాంటి మరెందరో శాస్త్రవేత్తలు నూతన పోకడలు కనుగొన్నారని విద్యార్థులకు తెలిపారు. విద్యార్థులు కూడా వారి మార్గంలో పయనించి వారి లాగే మరెన్నో పురస్కారాలు పొందాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ రమణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉచిత గుండె వ్యాధి వైద్య శిబిరము

**బద్వేల్ అర్బన్, ఫిబ్రవరి 28 ,ప్రభాతవార్త**

మార్చి 2 వ తేదీ ఆదివారం ఉదయం 9 గంటలకు నుండి సాయంత్రం,5 గంటల వరకు బద్వేలు పట్టణంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ నందు బద్వేలు పట్టణ అభివృద్ధి సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత గుడ్డ వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు ఆ సొసైటీ అధ్యక్షులు, కార్యదర్శులు నానబాల వెంకటేశ్వర్లు, గురుమూర్తిలు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఇందుకు సంబంధించిన బ్యానర్ ను ప్రారంభించారు. నెల్లూరు నగరంలోని కిమ్స్(బొల్లినేని) ఆసుపత్రిలో పనిచేస్తున్న ప్రముఖ గుండె వ్యాధి నిపుణులు డాక్టర్ సాహెపీరా ద్వారా ఉచిత పరీక్షలు (ఈసీజీ షుగర్ రక్త పరీక్షలు, బీపీ చూసి) అవసరమైన వారికి ఉచితంగా మందులు ఇవ్వబడునని తెలిపారు. కావున అవసరమైన వారు సెల్ నెంబర్ 9966718131, 9494687822 949445004, 9440335770 సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు కెవి సుబ్బారావు, పెద్దిరెడ్డి చెన్న కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.